Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 45

ఆదివారం, జూలై.23.2023

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## వరదలపై జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి పువ్వాడ సమీక్ష..



ఖమ్మం : సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి, వరదల ప్రత్యేక అధికారులు అనుదీప్, కృష్ణ ఆదిత్య, గౌతమ్ పోట్రు, జిల్లా ఎస్పీ వినీత్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గడచిన మూడు రోజుల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. ము ఖ్యమంత్రి కేసీఆర్ వరదలపై ఎప్ప టికప్పుడు తనకు స్వయంగా ఫోన్ ద్వారా ఇక్కడ పరిస్థితులకు తెలుసుకుంటున్నారని, వరదల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం గాని అస్తి నష్టం జరగడానికి వీల్లేదని ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.భద్రాచలం వద్దవరద క్రమేపీ తగ్గటం, పెరగటం జరుగుతుం దని, పూర్తి స్థాయిలో వరదలు అధీనం లోకి వచ్చే వరకు అధికార యం త్రాంగం విశ్రమించరాదని సూచించా రు. అలాగే వరద వచ్చి తగ్గిన ప్రాంతా ల్లో, ప్రజల నివాస ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు సూచించారు.వర్షాలు, వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటిక ప్పుడు తిలగించి బ్లీచింగ్ చేయాలని, దోమలు వ్యాప్తి నియంత్రణకు మురుగునీటి నిల్వలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

# కాంగ్రెస్ గూటికి కడియం ఫ్యామిలీ...?

వరంగల్, : మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి కాంగ్రెస్ బంపర్ ఆఫర్ ఇవ్వనున్నదా?.. స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నుంచి టికెట్ ఇచ్చి నిలబెట్టాలనుకుంటున్నదా?.. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యతో ఉన్న విభేదాలతో కాంగ్రెస్ గూటికి లాగాలని ప్లాన్ చేస్తున్నదా?.. ఆయనను నిలబెడితే గెలుపు నల్లేరుమీద నడకేనని భావిస్తున్నదా?.. వీటన్నింటికి కాంగ్రెస్ వర్గాల నుంచి మాత్రం అవుననే సమాధానమే వస్తున్నది. కడియం శ్రీహరితో కాంగ్రెస్ నేతలు జరిపిన సంప్రదింపుల విషయాన్ని వెల్లడించని ఆ వర్గాలు స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కాంగ్రెస్ తరఫున టికెట్ ఇచ్చి నిలబెట్టడంపై ఆలోచిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నుంచి చాలామంది నేతలను పార్టీలోకి లాగడానికి చేస్తున్న ప్రయత్నాల తరహాలోనే కడియం శ్రీహరి విషయంలోనూ వర్కౌట్ అయ్యే తీరులో కసరత్తు జరుగుతున్నది.ఇప్పటికే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సింగాపురం ఇందిర పేరును సూత్రప్రాయంగా ఎంపిక చేసి పెట్టుకున్నది. కానీ, కడియం శ్రీహరిని పార్టీలోకి తీసుకునేలా ప్రయత్నాలు చేసి చివరి నిమిషం వరకూ అభ్యర్థిని ఫైనల్ చేయకుండా పెండింగ్‌లో పెట్టాలనుకుంటున్నట్లు సమాచారం. ఆ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యతో తలెత్తిన విభేదాలను కూడా కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోవాలనుకుంటున్నది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి ఎలాగూ 2027 వరకూ ఆ పదవిలోనే కొనసాగుతారు. కానీ, రాజకీయ వారసురాలిగా కుమార్తె డాక్టర్ కావ్యను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా తీసుకురావాలని కోరుకుంటున్నారు. పార్టీ నుంచి అవకాశం లభిస్తుందో లేదో ఇంకా స్పష్టత రాలేదు.ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో వరంగల్ టూర్ సందర్భంగా కడియం శ్రీహరి నివాసానికి వెళ్ళినప్పుడు కావ్య గురించిన ప్రస్తావన వచ్చింది. ఆమెను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న ఆసక్తిని ప్రస్తావించగా పాజిటివ్‌గా స్పందించినట్లు పలు సందర్భాల్లో కడియం శ్రీహరే స్వయంగా వెల్లడించారు. సిట్టింగ్‌లందరికీ దాదాపుగా ఈసారి టికెట్‌లు ఇస్తామంటూ కేసీఆర్ తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వెల్లడించడంతో మరోమారు రాజయ్యకే వస్తుందనే చర్చ కూడా పార్టీలో జరుగుతున్నది. ఇటీవలి వరుస వివాదాలతో ఆయనను ప్రగతి భవన్



పిలిపించుకున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని సూచించారు. టికెట్ విషయంలో అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందని చెప్పినట్లు తెలిసింది.

ఇప్పటికే 71 సంవత్సరాల వయసుకు చేరుకోవడంతో కుమార్తెను పాలిటిక్స్‌లోకి తీసుకురావా లని కడియం బలంగా కోరుకుంటున్నా రు. ఈసారి టికెట్ రాకపోతే ఆ అసం తృప్తితో పార్టీలోకి తీసుకుని ఆయననే నిలబెట్టాలన్నది కాంగ్రెస్ భావన.

ఆయనతో జరిగిన సంప్రదింపుల జరిపారా లేదా అనే విషయాన్ని వెల్లడించని కాంగ్రెస్ వర్గాలు స్టేషన్ ఘన్‌పూర్ నుంచి మాత్రం ఆయనను నిలబెట్టాలనే పట్టుదలతోనే ఉన్నట్లు తెలిసింది. టికెట్ వచ్చినా రాకున్నా పార్టీ మారనని, చివరి వరకూ కేసీఆర్‌తోనే ఉంటానని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా నని పలు సందర్భాల్లో వరంగల్ మీడి యా ప్రతినిధులతో తన మనసులోని అభిప్రాయాన్ని వెల్లడించారు. కడియం శ్రీహరి ఆలోచనలు ఎలా ఉన్నా కాంగ్రెస్ నుంచి మాత్రం ఆయనను ఆకర్షిం చడానికే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయన అసంతృప్తినే ప్రాతిపదికగా తీసుకుంటున్నది.



## వామపక్షాలతో పొత్తు ఖరారు అయ్యాకే

# సీట్లపై స్పష్టత

### తన కొడుకు అమిత్‌కు టిక్కెట్ పార్టీ నిర్ణయం
### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ, : వామపక్షాలతో సీట్లు పొత్తు ఖరారు అయ్యాకనే ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల మార్పు క్లారిటీ వచ్చే అవకాశం ఉందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వామపక్షాలు బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా ఉన్నాయని తెలిపారు. తన కుమారుడు అమిత్‌కు టికెట్ విషయంలో పార్టీదే తుది నిర్ణయమని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అవకాశం ఇస్తేనే అమిత్ పోటీ చేస్తారు. టికెట్ కోసం పైరవీలు చేయనని చెప్పారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వెంకట్ రెడ్డి నోటికి అడ్డు, అదుపు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నల్లగొండలో మీడియా ప్రతినిధులతో గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్ చేశారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని గుత్తా చెప్పారు. కొంత మంది విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. తాను భాష ప్రయోగం విషయంలో హుందాగా ఉంటాను. బురదలో రాయి వేసే అలవాటు తనకు లేదన్నారు. జిల్లా మంత్రికి, తనకు ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. జిల్లా అధికారిక వ్యవహారాల్లో తాను ఎన్నడూ జోక్యం చేసుకోలేదు.. చేసుకోను కూడా అని గుత్తా స్పష్టం చేశారు. ఎవరైనా తన వద్దకు వచ్చినా నిబంధనలు ప్రకారం వెళ్లాలని చెబుతాను. అధికారికంగా, రాజకీయంగా ఏం జరిగినా సీఎం కేసీఆర్ దృష్టిలో ఉంటుందన్నారు. ఎక్కడ పని చేసినా రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆత్మవిమర్శ అనేది ఉండాలి. తాను చేసేది కరెక్ట్.. తనకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదని అనుకుంటే బొక్కబోర్లా పడటం ఖాయమన్నారు. తమ పనిని ప్రజలు మెచ్చుతున్నారా.. ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు.

# గులాబీకి వరుస షాక్‌లు




మహబూబ్ నగర్, : ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీకి షాక్ ఇస్తున్నారు అసమ్మతి నేతలు. తాజాగా గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. మరికొద్దిరోజుల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. టికెట్లు ఆశించే నేతలతో పాటు అధినాయకత్వంపై అసమ్మతితోఉన్న లీడర్లు... దారి చూసుకునే పనిలో పడ్డారు. ఇటీవలే మహేశ్వరం నియోజరవర్గానికి చెందిన తీగల కృష్ణారెడ్డి... బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చా రు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రంగారెడ్డి రెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ గా ఉన్న ఆయన కోడ లు కూడా.... కాంగ్రెస్ లో చేరబో తున్నారు. ఇదిలా ఉండగానే... గద్వాల జిల్లోలోనూ బీఆర్ఎస్ కు షాక్ తగిలి గింది. ఆ జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు.

ఇవాళ, రేపో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమె ఢిల్లీకి చేరుకున్నట్లు తెలుస్తోంది. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో గత కొంత కాలంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితకు మధ్య గ్యాప్ కొనసాగుతుంది. ఈ పరిణామాలతో బీఆర్ఎస్ ను వీడాలని సరిత నిర్ణయించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే సరిత దంపతులు... కాంగ్రెస్ లో చేరికపై జూపల్లితో చర్చలు జరిపారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారంగా జులై 20న కొల్లాపూర్ లో సభనునిర్వహి ంచాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ సభకు ప్రియాంక గాంధీ వస్తారని టీపీ సీసీ నేతలు చెప్పారు. ఈ సభా వేదిక గానే జూపల్లితో పాటు ఇతర నేతలు జాయిన్ కావాల్సి ఉంది. వర్షాల కార ణంగా ఈసభ వాయిదా పడటంతో... వీరి చేరికలు కూడా ఆగిపోయాయి. ఈ క్రమంలోనే ఇవాళ సరితదంపతు లు కాంగ్రెస్ లో చేరనున్నారు. వీరి గద్వాల టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ హామీతోనే పార్టీలో చేరుతున్నారనే చర్చ నడుస్తోంది.మరో వైపు చేరికలతో బీఆర్ఎస్ కు గట్టి షాక్ ఇస్తోంది కాంగ్రెస్. ఇప్పటికే జూపల్లి, పొంగులేటి వంటి నేతలను చేర్చుకోవటంతో పాటు? అసమ్మతితో ఉన్న నేతలను తమ వైపు తిప్పుకోవాలని భావిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కొందరు కీలక నేతలు కూడా హస్తం గూటికి చేరుతారనే లీక్ లు వస్తున్నాయి. ఓజాబితా కూడా వైరల్ అవుతోంది. రేపోమాపో చేరికలపై కూడా ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## యాక్షన్‌లో దిగిన

# కిషన్



హైదరాబాద్, : బీజేపీ స్టేట్ చీఫ్‌గా ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కిషన్ రెడ్డికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బాధ్యతలు అప్పగించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే సమస్యలపై దృష్టి పెట్టారు. 9 డిమాండ్లు నెరవేర్చాలంటూ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ధరణి సమస్య పరిష్కరించాలని, రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగ భృతి హామీని నెరవేర్చాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు అందజేయాలని ఆయన లేఖలో డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపు నిచ్చిన కిషన్ రెడ్డి? అధ్యక్షుడి హోదాలో తొలి పర్యటనను గజ్వేల్ నుంచే మొదలు పెట్టనున్నారు. అక్కడ జిల్లా బీజేపీ నాయకులతో సమావేశమై స్థానిక సమస్యపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.అలాగే గజ్వేల్‌లో జైలుకు వెళ్లి వచ్చిన బీజేపీ కార్యకర్తలను పరామర్శించనున్నారు. కిషన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో స్థానిక బీజేపీ నాయకులు? అధ్యక్షుడికి స్వాగతం పలికేందుకు సిద్ధమైయ్యారు. ఇక తెలంగాణలో ప్రత్యామ్నాయం కావాలని బీజేపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్న కిషన్ రెడ్డి? చేరికలపై కూడా స్పెషల్‌గా ఫోకస్ పెట్టా రు. ఇప్పటికే కిషన్ రెడ్డితో పలువురు నేతలు భేటీ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి, తాండూరు లక్ష్మారెడ్డితో మాట్లాడినట్లు తెలిసింది. అలాగే ఇతర పార్టీల్లోని అసంతృప్త నేతలకు గాలం చేస్తున్నారు. మొత్తానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు తీసుకున్న కిషన్ రెడ్డి.. ఈసారి ఏ రకమైన విధానాలతో ముందుకు సాగుతారు? బీజేపీ గెలుపు కోసం ఎలాంటి వ్యూహాలు రచిస్తారో చూడాలి.



## ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా

# దంచికొడుతున్న వాన..

### ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్‌గంగ

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో వాన దంచికొడుతున్నది. జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నది. దీంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎ గువ నుంచి వస్తున్న వరదతో పెన్‌గం గ నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. జైనాథ్ మండలం అనంతపూర్ వం తెనపై నుంచి నీరు ప్రవహిస్తున్నది.




## భద్రాచలం వద్ద తగ్గిన గోదావరి ఉధృతి..

### 39.5 అడుగులకు చేరిన వరద గోదారి

భద్రాచలం: వరద గోదావరి శాంతించింది. ఎగువన వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదారమ్మ నెమ్మదించింది. భద్రాచలం వద్ద శుక్రవారం రాత్రి 10 గంటలకు 40.6 అడుగులుగా ఉన్న గోదావరి నీటిమట్టం శనివారం ఉదయం 39.5 అడుగులకు తగ్గింది. గురువారం మధ్యాహ్నం ప్రవాహం 43 అడుగులకు చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

శుక్రవారం రాత్రి 8 గంటలకు 41.10 అడుగులకు ప్రవాహం చేరుకున్నది. అప్రమత్తమైన అధికారులు భద్రాచలం నియోజకవర్గవ్యాప్తంగా 110 ముంపు గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల ప్రజలను 70 పునరాస కేంద్రాలకు తరలించారు. భద్రాచలం పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో నిలిచిన వరద నీటిని సీతారామ ప్రాజెక్టు పనులకు వినియోగించిన బాహుబలి విద్యుత్ మోటార్ల ద్వారా మళ్లించారు. మంత్రి అజయ్‌కుమార్, భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ప్రత్యేకాధికారులు అనుదీప్, గౌతమ్ పోట్రు, కృష్ణ ఆదిత్య పట్టణంలో పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలను పర్యవేక్షించారు.



# ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాం..

### హుస్సేన్ సాగర్‌ను పరిశీలించిన మంత్రి తలసాని




హైదరాబాద్ : హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కలిసి హుస్సేన్ సాగర్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మీడియాతో మాట్లాడారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికా ర యంత్రాంగం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేశామని తెలిపారు. అన్ని స్థాయిల లోని అధికారులు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని చెప్పారు. హుస్సేన్ సాగర్ రిజర్వాయర్‌కు ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షి స్తున్నారు. ఎస్ఎన్‌డీపీ కార్యక్రమంతో అనేక ప్రాంతాల్లో వరద ముంపు సమస్య తొలగిపోయిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. జంటనగరాల్లో భారీ వర్షాలతో బంజా రా, పికెట్, కూకట్‌పల్లి నాళాలు ఉప్పొ ంగి ప్రవహిస్తున్నాయి. దీంతో హుస్సేన్ సాగర్‌కు 40 వేల క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. సాగర్ నిండు కుం డలా మారింది. హుస్సేన్‌సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 513.41 మీటర్లు, ప్రస్తుతం 513.62 మీటర్ల వద్ద ఉన్నది. దీంతో అధికారులు తూముల ద్వారా 5800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌తోపాటు మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్ ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు.



## సైదాపూర్ మండల కేంద్రంలోబోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**సైదాపూర్ మండల్ జులై 22 (ప్రజామంటలు):**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ ఎంపి కరీంనగర్ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా వే . సైదాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వే సైదాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, ఫాక్స్ చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి సర్పంచ్ లు తాటిపెల్లి యుగెందర్ రెడ్డి బత్తుల కొమురయ్య కోఆప్షన్ సభ్యులు ఎండీ ఇమామ్, నాయకులు, పోలు ప్రవీణ్ కుమార్, కే. మోహన్ రావు, కె. విద్వాన్ రెడ్డి, పి. కుమారస్వామి, బోనగిరి అనిల్, బోల్ల హరీష్, బత్తుల లక్ష్మీనారాయణ, వర్నే మోహన్ రావు, పున్నం రాంమూర్తి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బురద మయమైన రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన చేసిన తెలంగాణ జన సమితి నాయకులు



**ఇబ్రహీంపట్నం జూలై 22 (ప్రజామంటలు):**
ఇబ్రహీంపట్నం లోని 4వ వార్డులో బురదమయమైన రోడ్లపై తెలంగాణ జన సమితి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు కంతి రమేష్ ఆధ్వర్యంలో టీజేఎస్ నాయకులు మరియు గ్రామస్తులు వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. రోడ్లపై ఎంతోమంది వాహనదారులు తీవ్ర ఇబ్బంది పాలైనప్పటికీ స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామంలో సిసి రోడ్లు & డ్రైనేజీలను నిర్మించాలని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు కంతి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలాల ప్రవీణ్, నాచుపెల్లి తిరుపతి, పెద్ద బోడ మల్లయ్య, గంగాధర్, రంజిత్, రాకేష్, సిద్దు, రోహిత్, నిఖిల్, నితీష్, లు పాల్గొన్నారు.

## సోమవారం వరకు మూడు రోజులపాటు విరూపాక్షి గార్డెన్స్ లో జాయ్ లుకాస్ ఆభరణాల ప్రదర్శన



**జగిత్యాల జులై 22 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా కేంద్రంలో శని, ఆది, సోమవారాల్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాయ్ లుకాస్ సంస్థ ఆభరణాల ప్రదర్శనను స్థానిక విరూపాక్షి గార్డెన్స్ లో ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ వైశ్యసంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ దంపతులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కౌన్సిలర్ బొడ్ల జగదీష్ పాల్గొన్నారు. మహిళలు ఇష్టపడే బంగారు ఆబరణాలు తయారు చేయడం తమ ప్రత్యేకత అని జాయ్ లుకాస్ సంస్థ రీజనల్ మేనేజర్ రోబిన్ తంపి తమ ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రతీష్, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, పిఆర్ఓ రఘురామరాజు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పిట్టల సురేష్

**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
ఉస్మానియా యూనివర్సిటీలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బట్టు శ్రీహరి రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి



తెలంగాణ విద్యార్థి పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పిట్టల సురేష్ ను నియమించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జనగామ జిల్లా ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఎన్నో ఉద్యమ కేసుల్లో జైలు జీవితాన్ని గడిపి విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్తు కొరకు నిరంతరం కృషి చేస్తున్న పిట్టల సురేష్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యార్థి సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తానని, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ ,అధ్యక్షులు ఇటపోయిన తిరుపతి యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బుగ్గారం ప్రజలకు నీటి గండం - పొంచి ఉన్న అనారోగ్యం

- త్రాగునీటి బావిలో నీరు ఇలా ఉంటే.... త్రాగేది ఎలా...?
- మేన్ రోడ్డు డ్రైనేజీల, మల - మూత్రాల నీరు పారేది త్రాగునీటి బావి ప్రక్క నుండే...
- ప్రస్తుత, తాజా - మాజీ సర్పంచ్ ల ఇండ్ల ప్రక్క నుండి మురికి కాలువలు నిర్మించాలి
- బుగ్గారం ప్రజల విజ్ఞప్తి



**(చుక్క గంగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)**
**బుగ్గారం/ జగిత్యాల జూలై 22(ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రజలకు నీటి గండంతో పాటు "అనారోగ్య గండం"
కూడా పొంచి ఉందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామప్రజలకు త్రాగు నీరు సరఫరా చేసే బావిలో నీరంతా కలుషితమై, పాకురు, మురికి, పురుగులు, మురికికాలువల నీరు, మల - మూత్రాల నీటితో చూడడానికే పూర్తిగా అసహ్యం కలిగేలా ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి బావి నుండి నల్లాల ద్వారా వచ్చే త్రాగు నీరు వలన, ఆ నీరు త్రాగినా, కనీసం స్నానానికి, కాలకృత్యాలకు వాడినా ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం అయితే పొంచి ఉందంటున్నారు. గ్రామంలోని మెయిన్ రోడ్డు కు ఇరుప్రక్కల నిర్మించిన మురికి కాలువల నీరు, ప్రజల మల - మూత్రాల నీరంతా కూడా ఇదే బావి ప్రక్క నుండి ప్రవహించడం వలన బావిలో నీరు మరింత కలుషితం అయ్యే ప్రమాదం కూడా ఎంతగానో పొంచి ఉ ందని తెలుస్తోంది. ఇలాంటి బావి నీటిని మేము త్రాగేది ఎలా...? అని, ఇక మా ఆరోగ్యాలు, మా బ్రతుకులు, మా జీవితాలు ఎట్లా అని..? గ్రామ ప్రజలంతా ముక్తకంఠంతో మొత్తుకుంటున్నారు. నూతనంగా నిర్మించిన డబల్ రోడ్డు, డ్రైనేజీలు ఇండ్లకంటే ఎత్తుగా నిర్మించడం వలన మా ఇండ్లన్నీ లోతట్టు ప్రాంతాలు గా గురయ్యాయని బుగ్గారం ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇండ్లలోకి వరద నీరు - మురికి నీరు ప్రవేశించి నివాసం ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పాలకుల, నాయకుల, అధికారుల, ఉన్నతాధకారుల నిర్లక్షం, కాంట్రాక్టర్ల దోపిడీ, అవినీతి - అక్రమాల వల్లనే మాకు, త్రాగునీటికి గండం, వర్షాలతో వరద నీటి గండం, మురికి కాలువల మురికి నీటి గండం ఏర్పడ్డదని బుగ్గారం ప్రజలు తీవ్ర ఆవేదనతో ఆరోపిస్తున్నారు. ప్రస్తుత, తాజా - మాజీ సర్పంచుల ఇండ్ల చుట్టూ ఉన్న గృహాల వారికి అయితే మురికి కాలువలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఆ ప్రాంతాలలో మురికి కాలువలు నిర్మించాలని ఆయా ప్రాంత ప్రజలు ప్రార్థిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు, ఉ న్నతాధికారులు, నాయకులు స్పందించి, వారి నిర్లక్ష్యం, నిద్రమబ్బు, స్వార్థపూరిత రాజకీయాలు, అవినీతి - అక్రమాలు మానుకొని మమ్మల్ని ఈ "గండాల నుండి గట్టు ఎక్కించాలని" బుగ్గారం ప్రజలు దండం పెట్టి వేడుకొంటున్నారు. ఇలా ఎందుకు వేడుకోవడం అంటే.... మా బాధలు చెప్పుకున్నా... నిలదీసి అడిగినా, ఇదేంటి పరిస్థితి అని ప్రశ్నించినా కుట్రపూరిత చర్యలతో మమ్మల్ని హింసిస్తారని, తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తారని, సంక్షేమ పథకాలు నిలిపివేస్తారని, అవి అందకుండా అడ్డుకుంటారని, సాక్షాత్తు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇచ్చిన వరాలను సైతం అడ్డు తగిలి ఇక్కడి వారే నిలిపివేస్తారని, బుగ్గారం ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. త్రాగునీటి బావిలోకి వరద నీరు, మురికి నీరు, మల - మూత్రాల నీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. లోతట్టు ఇండ్లలోకి వరద నీరు రాకుండా తక్షణమే శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు. మెయిన్ రోడ్డు మురికి కాలువల నీటిని లక్ష్మికుంట చెరువు వైపు తరలించాలని గ్రామ ప్రజలంతా సూచిస్తున్నారు. స్వార్థ రాజకీయాలు మాని, ప్రస్తుత, తాజా - మాజీ సర్పంచ్ ల ఇండ్ల ప్రక్క నుండి మురికి కాలువలు నిర్మించాలని బుగ్గారం ప్రజలు స్థానిక పాలకులను, నాయకులను, అధికారులను, ఉ న్నతాధికారులను, అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, నాయకులు, అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి ప్రజా సమస్యలు తీర్చుతారో... లేక ప్రజలకు పొంచి ఉన్న నీటి గండాలను, అనారోగ్య గండాలను ఇంకా పెద్ద "గుండాలుగా" మార్చి ప్రజలతో... ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుకుంటారో కాస్త వేచి చూడాల్సిందే.... మరి.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

## - జువ్వాడి నర్సింగా రావు డిమాండ్



**కోరుట్ల టౌన్ జులై 22 (ప్రజామంటలు):**
ముత్యం పేట చక్కర ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరించి తెరిపించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగా రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు చక్కర కర్మాగారాన్ని తెరిపించడంలో విఫలం అయ్యాయి అని, ఎమ్మెల్యే ఆయన కుమారుని ప్రమోషన్ కోసం వార్డులకు పంపుతున్నాడని ఒక్కసారి చెరుకు రైతుల ఇబ్బందులను తెలిపి ఫ్యాక్టరీ సందర్శనకు పంపాలని, ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అని అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ కర్మాగారం మూసివేసి నేటికి ఎనిమిది సంవత్సరాలు అవుతుందని దీనికి నిరసనగా రైతులు మరియు ఫ్యాక్టరీ ఉద్యోగుల కార్మికుల పక్షాన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు నిలబడి షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ముత్యంపేట గ్రామ సాయిబాబా ఆలయం నుంచి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పెద్ద ఎత్తున ఆరో నిరసన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సీఎం కేసీఆర్ చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేసేలా చెయ్యాలని ప్రార్థించిన అనంతరం పాదయాత్ర మొదలుపెట్టారు.. పాదయాత్ర పూర్తి చేసుకుని ఫ్యాక్టరీ ముందర జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ.... బంగారు తెలంగాణ అంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన చక్కెర ఫ్యాక్టరీ మూసి వేయడమా? బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రావడం రైతులకు శాపంలా మారిందని,నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందని మరి ముఖ్యంగా కోరుట్ల ఎమ్మెల్యేది అని అన్నారు. ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని కచ్చితంగా తెరిపిస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని నేడు ఇచ్చిన హామీని నెరవేర్చని ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని అన్నారు.. కోరుట్ల ఎమ్మెల్యేకు కమిషన్ల కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ, తనయుడు సంజయ్ పొలిటికల్ ప్రమోషన్ మీద ఉన్న ఆసక్తిలో ఒక్క శాతం కూడా ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదని ప్రజలకు అర్థం అయిందని అన్నారు..సంజయ్ కి ప్రజల మీద శ్రద్ద ఉన్నట్లు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్లాన్ ప్రకారం వార్డులకు పంపే బదులు, జిల్లా చెరుకు రైతులకి సమాచారం ఇచ్చి,ఒక వారం లోపల అనగా జూలై 30 తారీకు లోపు రైతులతో ముఖాముఖి నిర్వహించాలని, రైతుల మరియు చెరుకు ఫ్యాక్టరీ కార్మికులతో మాట్లాడాలని లేని పక్షంలో రాజకీయ సన్యాసం స్వీకరించాలని డిమాండ్ చేశారు.గతంలో ఇక్కడి నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చక పోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపీ ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారనే విషయాన్ని మరవద్దని,రాబోయే ఎన్నికల్లో కోరుట్ల ఎమ్మెల్యేను చెరుకు రైతులు రాజకీయంగా సమాధి చేయడం తథ్యమని అన్నారు.గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపీ బాండ్ పేపర్ ధర్మపురి అరవింద్ ఫ్యాక్టరీ కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్ళబోళ్ళు మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారని అన్నారు. రైతుల నిరసన సెగలతో భయంతో బాండ్ పేపర్ అరవింద్ ఇప్పుడేమో అదనపు భద్రత లేకుండా వీధుల్లో గాని సొంత పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తిరిగే దుస్థితి వచ్చిందని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని, భవిష్యత్తులో రైతులకు న్యాయం చేసేది ఒక కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ అసమర్థపాలన వల్ల మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని తెలిపిన విషయాన్ని మరియు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గనికి వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేస్తామని చెప్పిన హామీలను మీ అందరికీ మరొకసారి గుర్తు చేస్తున్నామని అన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలబడాలని డిమాండ్ చేశారు.. పలు సహాయక చర్యల్లో పాల్గొనాలని మరియు పలు సామాజిక సేవా కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించాలని జువ్వాడి బ్రదర్స్ పిలుపునిచ్చారు. అనంతరం యూత్ కాంగ్రెస్ శ్రేణులు నిరసనగా సీఎం కేసీఆర్, నిజామాబాద్ ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు...ఈ నిరసన పాదయాత్రలో చెరుకు రైతు నాయకులు మామిడి నారాయణరెడ్డి, మాజీ జెడ్ పి టి సి ఎల్లల జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి, చిట్టాపూర్ సర్పంచ్ డాక్టర్ సాయికుమార్, రాజేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికలాంగుల సంగం జిల్లా అధ్యక్షులు నర్సయ్య, రైతు నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి, మల్లాపూర్ ఎంపీటీసీ మల్లయ్య సత్తమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేందర్ రెడ్డి, వేంపేట ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సుంకెట నారాయణ రెడ్డి, మెట్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, ప్రధానకార్యదర్శి తుపాకుల బాజన్న, సహాయకార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, చిలువేరి విజయ్, బారి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న డిఎస్పి ప్రకాష్ కి సాయిబాబా ఆలయ పక్షాన సత్కారం



**జగిత్యాల జులై 22 (ప్రజామంటలు):**
డిఎస్పి గా సమర్థవంతమైన విధులు నిర్వహించిన రత్నపురం ప్రకాష్ బదిలీపై కామారెడ్డి వెళుతున్న సందర్భంగా శనివారం స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం పక్షాన డి ఎస్ పి ప్రకాష్ కు ప్రత్యేక పూజలు గావించి వేద పండితులచే స్వామి వారి శేష వస్త్రం, స్వామి ప్రతిమతో ఆశీర్వాదం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, తవుటు రవిచంద్ర, వేణు మాధవాచార్య, పంజాల తిరుపతి గౌడ్, పెండం మహేందర్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర విజయవంతం చేద్దాం



**ధర్మపురి జూలై 22 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఈరోజు సిపిఎస్ ఉద్యోగులు స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, రక్షక భట నిలయం, పట్టణ మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి జూలై 26 వ తేదిన జగిత్యాలలో దేవి శ్రీ గార్డెన్స్ లో జరిగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు కనపర్తి సంతోష్, చల్ల కృష్ణ, బండారి సతీష్, సందరికారి రాజేష్, శీలం రాజేష్, తాండ్ర సుధాకర్, కాశెట్టి వెంకటరమణ, జి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం



**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన కొలనకొండ సోమక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులైన యాదయ్య, మల్లేష్, బాలయ్య, సతీష్ ను నేలపోగుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరబుద్ది ఆగారెడ్డి, ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గొలనకొండ నాగరాజు, గొలనకొండ యాకస్వామి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# “కవితా సారథి-దాశరథి”

(కవిత)
దాశరథీ!
కవితా శర ధీ!
వరంగల్ జిల్లా చిన్నగూడూరు గ్రామం
నీ జననం,
ఖమ్మం జిల్లా మధిరలో
నీ బాల్యాన్ని,
ఆటపాటలతో ఆస్వాదించి,
సంస్కృత, ఆంగ్ల, ఉర్దూ భాషల్లో పాండిత్యాన్ని గడించి,
పసిప్రాయంలోనే పద్యాలను అల్లి, కవన లోకంలో మకుటంలేని
మహారాజుగా కవితా సంపుటాలను రాసి,
అగ్నిధారలలో,
నిజాం రాజుల నిరంకుశ పరిపాలనను కాల్చి, బూడిద చేసి,
మహాంధ్రోదయంతో రుద్రవీణ మీటి,
ఆలోచనాలోచనాలతో, ధ్వజమెత్తిన ప్రజతో,
మార్పు నా తీర్పు అని ప్రకటించి, నేత్రపర్వంగా కవితాపుష్పకంతో,
తిమిరంతో సమరం చేసి,
పునర్నవ, గాలిబ్ గీతాలను ఆలపించి.. అంతా నేనే, అన్నీ నేనే
అని..
ఆ చల్లని సముద్ర గర్భంలో దాచిన బడబానలమెంతో..
అని, కానరాని భాస్కరులను,
పసిపాపల భవితవ్యాలను,
ప్రశ్నార్ధక జీవితాలను, గాయపడిన కవి గుండెలలో రాయబడని
కావ్యాలను రాసిన కవి సింహమా,
ఆంధ్రకవితా సారథీ,
అభ్యుదయ కవితా చక్రవర్తి గా, తెలంగాణ రచయితల సంఘాన్ని
స్థాపించి, నిజాం రాజుల నిరంకుశ పాలన తీగలను తెంపి, అగ్నిలో
దింపి,”
నా తెలంగాణ కోటి రతనాల వీణ” అని చాటి చెప్పి,
ఎన్నో, ఎన్నెన్నో, మధుర సినీ గీతాలను రచించి,
ప్రజలందరినీ ఆనందడోలికలలో ఊయల లూగించి,
నా కంటిపాపలో నిదురపోరా,
అని జోల పాటలతో..
నిదురపుచ్చిన..
గేయ చక్రవర్తీ,
దాశరథీ. కవి సింహమా..
అందుకోండి అక్షర కుసుమాంజలుల నివాళులు



**రచన:**
**తిరునగరి పద్మ, తెలుగు పండిట్**
**యుపిఎస్ నేరేడుపల్లి, భూపాల్ పల్లి జిల్లా**

# తెలుగు గజల్

కాలాన్ని ఎదురీది కదలాలి ముందుకు
గమ్యాన్ని తెలుసుకొని నడవాలి ముందుకు

కలతపడిన హృదయాన్ని కన్నీట ముంచకు
నీకు నీవే ఓదార్పుగా సాగిపోవాలి ముందుకు

శిశిరాలు చీకట్లు ఉంటాయా ఎపుడూ
ఈసత్యాన్ని తెలుసుకొని సాగాలి ముందుకు

కన్నీటి కెరటాలు ఉప్పొంగి వచ్చినా
గుండెల్లో దాచుకొని పోవాలి ముందుకు

జీవితాన ఎన్నెన్నో ఒడుదుడుకు లుంటాయి
ధైర్యాన్ని నమ్ముకొని తరలాలి ముందుకు

**బూర దేవానందం - 8143589789**

## బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కొయ్యడ రవి



**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ రవి ని శనివారం జిల్లా పార్టీ ఆఫీసులో జనగామ జిల్లా ఇన్చార్జ్ నిర్మల రత్నం సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. రాబోయే రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీని జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో బలోపేతం చేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తామని కొయ్యడ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దయ్య, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ జేరిపోతుల కుమార్, జనగామ జిల్లా కార్యదర్శి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇరుగు మహేందర్, జనగామ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, వేలేర్ మండల నాయకులు కొయ్యడ మహేష్ , మ్యాక చిరంజీవి, పార్టీ కార్యకర్తలు రాజశేఖర్, నీలాద్రి, బిక్షపతి పాల్గొన్నారు.

## పరామర్శించిన జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి

**గొల్లపెల్లి జూలై 22 (ప్రజామంటలు):**
గుంజపడుగు గ్రామానికి చెందిన ఓరగంటి అరుణ్ గురువారం గుండెపోటుతో మరణించగా శనివారం జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) అరుణ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ హరి, లక్ష్మి నారాయణ, నక్క విజయ్, గంగాధర్, రమేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి జాతీయ రహదారిపై రాస్తారోకో

## - కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి




**ఎల్కతుర్తి జూలై 22 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రవీందర్ మాట్లాడుతూ రెండున్నర మాసాల తర్వాత అమానవీయ ఘటన వెలుగులోకి రావడం మణిపూర్ లో జాతుల మధ్య కొనసాగుతున్న మంటలు మరింత ప్రజ్వరిల్లి పరాకాష్టగా గిరిజన తెగలకు చెందినటువంటి మహిళలను నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసి నగ్నంగా వీధుల్లో తిప్పి అత్యాచారం హత్యలకు పాల్పడిన సంఘటన మే4 తేదీ ఘర్షణలు ప్రారంభమైన మూడవ తేదీ తెల్లవారినాడే ఈ సంఘటన జరిగినప్పటికీ రెండున్నర మాసాలకు పైగా బాహ్య లోకానికి తెలియకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు . జులై 19, 2023 నాడు వెలుగు చూసిన ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో జాతీయ సమస్యనే కాదు అంతర్జాతీయ సమస్యగా మారిపోయి భారతదేశం యొక్క అపకీర్తికి అసమర్థతకు నాందిగా మిగిలిపోవడం అత్యంత విచారకరం. మణిపూర్ లో ఉన్న ప్రధాన తెగలైన మైతేయులు, కుకీలు, నాగాల మధ్యన చాలా కాలంగా ఘర్షణ వాతావరణం కొనసాగుతున్నది. సంఖ్యాపరంగా ఎక్కువ ఉన్నటువంటి మైతేయులను గిరిజన జాబితాలో చేర్చేందుకు వీలుగా కేంద్రానికి సిఫార్సు చేయాలని మణిపూర్ హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకోవడంతో ఈ సమస్య తీవ్రమై ఘర్షణలకు దారి తీసింది. 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడంతో పాటు ప్రజల మధ్యన విద్వేషం రగిలించిన ఈ మారణకాండలో 4000 పైగా గృహాలు అగ్నికి ఆహుతి అయినట్లు వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టి సురక్షిత ప్రాంతాలకు వలస పోతున్నట్లుతెలుస్తున్నది. అక్కడ ఉన్నది ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వమే అయినప్పటికీ పోలీసులు పహారా కాస్తున్న, కేంద్ర బలగాలు కవాతు నిర్వహిస్తున్న, మారణకాండ మాత్రం ఆగడం లేదని తెలిపారు. ఆత్మ రక్షణ కోసం గిరిజన స్త్రీలు కొండ ప్రాంతాలకు పారిపోతుంటే గుంపులుగా చుట్టుముట్టి కర్రలు, కత్తులు ఆయుధాలు మొదలైన వాటితో బెదిరించి బహిరంగంగా నగ్నంగా వారిని ఊరేగింపు చేస్తూ తీసుకు వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అది కూడా జులై 19వ తేదీన బహిర్గతం కావడంతో ముగ్గురు ముగ్గురు స్త్రీల పైన సామూహిక మానభంగం భౌతిక దాడులు కొనసాగడాన్ని వీడియోలో చూడవచ్చు. అడ్డు వచ్చిన వ్యక్తిని కూడా కొట్టి హింసించి చంపడం యావత్ దేశం తలదించుకునే విధంగా ఉందన్నారు మణిపూర్లో జాతుల సమస్య పేరుతో ఘర్షణలు చెలరేగుతుంటే ప్రధానమంత్రి బాధ్యతాయుతంగా వ్యవహరించినటువంటి సందర్భాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా అల్లర్లను అదుపు చేయకపోవడం రాష్ట్ర హైకోర్టు చేసిన సిఫార్సును సుప్రీంకోర్టుకు సిఫార్సు చేయకుండా అమలు చేయడానికి పూనుకోవడంతో మైనారిటీగా ఉన్నటువంటి గిరిజన తెగలు అభద్రతకు లోను కావడం ఈ సమస్య ఇంత విచ్చలవిడిగా జరగడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మైతేయ తెగకు చెందినవాడు కావడం గమనార్హం. ఈ అమానవీయ ఘటనను సుప్రీం కోర్ట్ సామాజిక మాధ్యమాల ద్వారా గ్రహించి ప్రధానమంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని కూడా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేకుంటే తామే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చేసిన హెచ్చరిక భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యమైనదో అర్థం చేసుకోవచ్చన్నారు. మెజారిటీ ప్రజలు ఉన్న మైతేయ తెగను గిరిజన తెగలో చేర్చక ముందే ఇంత దుర్మార్గంగా హింసిస్తే అవమానిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిందని దేశవ్యాప్తంగా మహిళలపై ఏ విధమైన దాడులకు దౌర్జన్యాలకు దిగితే ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల బాబు మేకల రవీందర్ అంబాల సంపత్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మండల నాయకులు మారుపాక రవి, బుగ్గ రాజేందర్, అంబాల కార్తీక్, అంబాల సుమన్, అంబాల ఆర్య, అంబాల స్వామి, అంబాల చింటూ, సిపిఐ నాయకులు శనిగరం రాజ్ కుమార్, గడ్డం సంజీవ్, గోపాల్పూర్ మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, ఎల్తూరి స్వామి, బీసీ సంఘం నాయకులు మాటూరు మల్లేశం, చింతలపల్లి మాజీ సర్పంచ్ సుకినే సుధాకర్ రావు, అంబాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

## - సీఎం బీరెన్ సింగ్, హెూం శాఖ మంత్రి అమిత్ షాను తొలగించాలి
## - పాలకుర్తిలో ప్రతిపక్షాల ఆధ్వర్యంలో రెండు గంటలపాటు ర్యాలీ, ప్రదర్శన

**పాలకుర్తి జూలై 22 (ప్రజామంటలు):**
మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి మారణ హెూమానికి కారణమైన మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహుజన కులాల ఐక్యవేదిక సారథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. మణిపూర్ ఘటనలపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశాయి.
పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా ముఖ్య కూడలిలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి రాజీవ్ చౌరస్తాకు చేరుకొని రెండు గంటల పాటు నిరసనను తెలిపారు. చౌరస్తాలో భారీ రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడికి ఎక్కడ వాహనాలు ఆగిపోయాయి. ప్రజల స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమానికి బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సిపిఎం జిల్లా నాయకులు మాచర్ల సారయ్య, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత లు మాట్లాడుతూ... మణిపూర్ రాష్ట్రంలో కుకీ, మైతే తెగల మధ్య రిజర్వేషన్ల వివాదం సృష్టించి బిజెపి ప్రభుత్వం పాశావిక చర్యలకు పాల్పడిందని తీవ్రంగా విమర్శించారు. వందలాది ఇండ్లను తగలబెట్టడం, పంటలను ధ్వంసం చేయడం, మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం, సామూహిక అత్యాచారాలు, వందల సంఖ్యలో హత్యలు జరగడం, రెండు నెలలకు పైగా వాస్తవాలు బయటికి రాకుండా ఇంటర్నెట్ను రద్దు చేయడం లాంటి ఘటనలు భారతదేశంలో ఆమానవీయమని, ఇవన్నీ ఫాసిస్టు చర్యల్లో భాగమేనని



మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బిజెపి రాజకీయంగా లబ్ధి పొందడం కోసం కుల, మత, ప్రాంతీయ వివాదాలను సృష్టిస్తుందని, మానవ హక్కులను కాలరాస్తుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఈ సందర్భంగా మండిపడ్డారు. ముఖ్యంగా మహిళల హక్కులను కాపాడాలని వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పడమటింటి భాస్కర్, విముక్త చిరుతల కక్షి జిల్లా కార్యదర్శి బొట్టు శ్రీధర్, లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సాయిలు, టిడిపి మండల అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు చెరుపల్లి యాదగిరి, లిబరేషన్ మండల కార్యదర్శి జీడి సోమయ్య, భారత్ బచావో బాధ్యులు సోమయ్య, ప్రజా సంఘాల నాయకులు చక్రాల రఘు, కారుపోతుల శ్రీనివాస్, బైరు భార్గవ్, రాపర్తి కొమురయ్య, చంద్రయ్య, గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్, చెరుపెల్లి కుమార్, సోమ అశోక్ బాబు, తోటరాజు, బండిపెల్లి మణెమ్మ, మాదరాజు యాకయ్య, చిట్యాల సమ్మయ్య, మానుపాటి అశోక్, సుధాకర్, రమేష్, వివిధ సామాజిక సంఘాల నాయకులు జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన వికలాంగుల పెన్షన్ అమలుకు వెంటనే జీవో విడుదల చేయాలి

## - 45 రోజులు గడిచిన అమలుకు నోచుకోలేని ముఖ్యమంత్రి హామీ
## - జివో విడుదల చేయకుంటే ఎన్పిఆర్డీ ఉద్యమం




**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెంచిన 1000 రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేస్తూ జీవో జారీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. శనివారం జనగామ పట్టణంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఎన్పిఆర్డీ జనగామ జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్పిఆర్డీ జిల్లా కమిటి సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిట్ల గణేష్ మాట్లాడుతూ.... జూన్ 9న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వికలాంగుల పెన్షన్ మరో 1000 రూపాయలు పెంచుతున్నమని, పెంచిన పెన్షన్ తో కలిపి జూలై నెల నుండి రూ. 4016 అమలు చేస్తామని ప్రకటించారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో వికలాంగులు చాలా సంతోష పడినారు. ముఖ్యమంత్రికి పాలాభిషేకలు కూడా చేసినారని గుర్తు చేశారు. కానీ హామీ ఇచ్చి 45 రోజులు గడుస్తున్న అమలుకు మాత్రం నోచుకోలేదని విమర్శించారు. జూలై నెలలో ఇచ్చే పెన్షన్లకు పెరిగిన పెన్షన్ వర్తింప చేస్తామని ప్రకటించి, ఇప్పటి వరకు ఎందుకు జివో విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి రమేష్, పిట్టల కుమార్, బండవరం శ్రీదేవి, మామిడాల రాజేశ్వరి, నామాల రాజు, ఇట్టబోయిన మధు, మోతె వెంకటమ్మ, ఎడ్ల రమాదేవి, ఆకారపు కుమార్, మాలోత్ రాజ్ కుమార్, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరు నక్షత్ర వేడుకలు



**కోరుట్ల టౌన్ జులై 22 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతణమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ఈ రోజు ఉదయం గోదా అమ్మ వారి నవ కలశ స్తపన పంచామృత ఫల, రసాభిషేకాలు సామూహిక కుంకుమార్చన మరియు తిరుప్పావై విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. తర్వాత ఆలయ అర్చకులు గోదాదేవి విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేణుగోపాలస్వామి భక్త బృందం మరియు వికాస్ తరంగిణి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ఆవిర్భావం

**మేడ్చల్ జూలై 22 (ప్రజామంటలు):**
తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం మేడ్చల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో కమిటీ శనివారం ఎన్నుకున్నారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కళ్లెం గ్రామవాసి మబ్బు పరశురాం ను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మగవత్ జగన్, జిల్లా కోశాధికారిగా బానోత్ రవి, ఉపాధ్యక్షులుగా నాగేశ్వర్ రావు,వాసంతి స్వామి, వర్కింగ్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా రాజ్ కుమార్, శ్యామ్, లేడీ సెక్రటరీ గా అనంతలక్ష్మి, దీపిక జాయింట్ సెక్రటరీగా గౌరీ శంకర్, శారద ఆర్గనైజింగ్ సెక్రటరిగా విజయ్ ఎగ్జిక్యూటివ్ గా రామిరెడ్డి, విజయ్, మమతలను ఎన్నుకున్నారు.



## జగిత్యాలలో రోడ్డు ప్రమాదం కార్, స్కూటీ ఢీ.., ఇద్దరికీ తీవ్ర గాయాలు



**జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు):**
జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారిపై రూరల్ మండలం పొలాస వ్యవసాయ కళాశాల ముందు కార్, స్కూటీ ఢీ., ఇద్దరికీ తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు. గాయపడ్డ వారు సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు.

## కోరుట్ల ఎమ్మెల్యే ను కలిసిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులు



**మెట్ పల్లి జూలై 22 (ప్రజామంటలు):**
మెట్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 2003 డిఎస్సి ఉపాధ్యాయులు ఎంఎల్ఏ ను కలిసి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 57 మెమో ప్రకారం ఎవరైతె 22/12/2003 కంటే ముందుగా నోటిఫికేషన్ వచ్చి తర్వాత నియామకం అయిన వారికి రాష్ట్రం లో కూడా పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని కోరడం జరిగింది ఇందులోమెట్ పల్లి డివిజన్ 2003 ఉపాధ్యాయులు మరియు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూపం మహాసభ

**ఎల్కతుర్తి జూలై 22 (ప్రజామంటలు):**
మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో హనుమకొండ జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ అక్టోబర్ రెండో వారంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అంశంపై చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు 29 సంవత్సరాలుగా కొనసాగుతున్న వర్గీకరణ అంశం చివరి దశకు చేరిందని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 29 సంవత్సరాల మాదిగ, మాదిగ ఉపకులాల కలలను నెరవేర్చాలని మంద కృష్ణ మాదిగ ఏకైక లక్ష్యం వర్గీకరణ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ, రాష్ట్ర నాయకులు జన్ను దినేష్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గంగారం శ్రీనివాస్ మాదిగ, శనిగరం రవీందర్ మాదిగ, మేకల రవీందర్ మాదిగ, అంబాల సంపత్ మాదిగ, కడారి రాజారామ్ మాదిగ, పాల్గొన్నారు.





కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియామకమైన కోరుట్ల ఆర్డిఓ రాజేశ్వర్



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ఎనేడ్ల రాంరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో భేటీ అయిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. వారితో పుంగ్ర శ్రీనివాస్ రెడ్డి, మాసుల చిన్నయ్య, వినోద్, గోల్కొండ రమేష్, తదితర కాంగ్రెస్ నాయకులున్నారు.



జూన్ 14 నుండి 21 వరకు హైదరాబాద్ లో జరిగిన 1X తెలంగాణా స్టేట్ షూటింగ్ కాంపిటీషన్లో 10 మీటర్స్ ఎయిర్ పిస్టల్ షూటింగ్ విభాగం లో గోల్డ్ మెడల్ సాదించిన రిజర్వు ఇన్స్పెక్టర్ సైదులు ను పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించి సన్మానించిన జగిత్యాల జిల్లా ఎస్పీ



మెట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కోనరావుపేట్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు భూమి పట్టాలు అందచేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, మెట్ పల్లి మండల ఎంపీపీ మారు సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా బాణాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో మొదట వారికి దీపం, నైవేద్యం సమర్పణ. అనంతరం ఆండాలమ్మ జన్మదినం అమ్మవారికి సహస్ర కమలాలతో అలంకరణ నిర్వహించి అర్చన, ఒడిబియ్యం సమర్పణ, ఉంజల్ సేవా కార్యక్రమం






జగిత్యాల పట్టణంలో పద్మనాయక కళ్యాణ మండపంలో నేడు ఉ. 11 గం.లకు జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో కళ్యాణ మండపంలో 30 కేవి సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించి, విద్యార్థులకు ఉపకార వేతనాలు (స్కాలర్ షిప్) పంపిణీ చేయనున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే ఆర్డీవో సోమ రాజేశ్వర్




**కోరుట్ల జూలై 22 (ప్రజామంటలు):**
వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్ అన్నారు. శనివారం కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవో రాజేశ్వర్ ను తెలంగాణఅల్ సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల డివిజన్ల, మండలాల, గ్రామాల ప్రతినిధులు ఆర్డీవో కు పుష్పగుచ్చాలు అందించి, సన్మానించి స్వాగతించారు. సీనియర్ సిటీజన్స్ పిలుపు పత్రికలను, వయోధికుల చట్టం పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు. సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ లో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కోరుట్ల డివిజన్ లో పబ్బా శివానందం ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వయోధికులకు సేవలు అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన తమ అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని, ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహారావు అభ్యర్థన మేరకు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొరవతో రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పులఈశ్వర్ సీ ఎం.కేసీఆర్ దృష్టికి తీసుకు పోగా సీ.ఎం. కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు మరింత భరోసా కల్పించే0దుకు ఆ చట్టంలో పలు కీలక ప్రయోజనకర సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, కోరుట్ల సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దిన్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌదాల కమలాకర్, జిల్లా, డివిజన్ల, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు గర్వించేలా దేశం కోసం పనిచేయండి

## - యువతకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు

## - రోజ్గార్ మేళా లో 176 మందికి ఉద్యోగా నియామక పత్రాలు

**సికింద్రాబాద్ జూలై 22 (ప్రజామంటలు):**
కన్న తల్లిదండ్రులు గర్వించేలా దేశం కోసం పనిచేయాలని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ ప్రెసిడెంట్ జి.కిషన్ రెడ్డి యువతకు పిలుపు నిచ్చారు. శనివారం సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్ లో జరిగిన 7వ రోజ్ గార్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఐటీ, బ్యాంకింగ్, పోస్టల్ రంగాలతో పాటు మొత్తం 10 శాఖల్లో ఉద్యోగాలు పొందిన 176 మంది అభ్యర్థులకు అపాయింట్ మెంట్ లెటర్స్ ను అందచేశారు. నేటి 7వ రోజ్గార్ మేళాను కలుపుకొని మొత్తం దేశవ్యాప్తంగా 5లక్షల మంది యువతి,యువకులకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీ చేపట్టడం ఇదే ప్రథమమని అని అన్నారు. యూత్ జనాభాలో భారత దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ అని, అనేక ఇంటర్నేషనల్ సాఫ్ట్వేర్ సంస్థలకు భారతీయులు సీఈవోలుగా వ్యవహరించడం గర్వకారణమన్నారు. నేటి యువత మేధస్సు రానున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసించేలా భారత్ రూపు దిద్దుకుంటుందన్నారు. ఉద్యోగాలు పొందిన వారు దేశం కోసం పనిచేయాలని, కన్న తల్లిదండ్రులను మరిచిపోవద్దన్నారు. 22 అక్టోబర్ 2022 నాడు దేశ యువతకు దీపావళి కానుకగా 'రోజ్ గార్ మేళా'ను ప్రధానమంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. నెలకు 70వేలు చొప్పున యువతకు




అపాయింట్మెట్లు అందజేస్తూ ఈ మేళాను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నమన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అధునాతన సాంకేతికను విద్యావిధానంలోకి తీసుకొచ్చిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా కోటి 25 లక్షల మందికి స్కిల్ అందించామని, మొదట్లో మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పీఎల్ఐలు, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాల ద్వారా దేశంలో ఉపాధి కల్పనకు మోదీ బీజం వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, బీజేపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

## - రామచంద్రాపూర్ గ్రామంలో మెడికల్ క్యాంప్





**చిగురుమామిడి జూలై 22 (ప్రజామంటలు):**
బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో నోవా హాస్పిటల్ వైద్య బృందంచే కోహెడ మండలం లోని రామచంద్రాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు గ్రామ సర్పంచ్ నోముల పద్మా కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామానికి చెందిన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. యువకులు సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని మనిషి ఆరోగ్యంగా ఉంటే సకల సంపదలు ఉన్నట్టే అని వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని అన్నరు. గ్రామంలో 159 మందికి పైగా ఉచిత ఆరోగ్య సేవలు నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈలంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడూ ముందు ఉంటానని అన్నరు. ఈ కార్యక్రమంలో నోవా హాస్పిటల్ వైద్య బృందం బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కోమిరే తిరుపతి గౌడ్ వార్డు సభ్యులు కొమిరే కవిత, శనిగరం మహేందర్, కొ ఆప్షన్ సభ్యులు జెరిపోతుల రవీందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ముద్దమల్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బినవేని లక్ష్మన్ యాదవ్, యువ నాయకులు నోముల వికాస్ రెడ్డి, జీరిపోతుల శ్రావణ్, చుక్క గౌతమ్, మహేష్, రమేష్, మహేష్, సంజీవ్, జెరిపోతుల ఇషాక్, తదితరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఎల్. ఎం. కొప్పుల ట్రస్ట్ సేవలు

## రామ కిష్టయ్య సంగన భట్ల

## - ఎల్.ఎం. కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్

**ధర్మపురి జూలై 22 (ప్రజామంటలు):**
ఒక స్వచ్ఛంద సంస్థ అనీ, ఆ సంస్థ ద్వారా విద్య, వైద్య సేవలు నిస్వార్థముగా ఈ ప్రాంతంలో నిరుపేదలకు అందిస్తున్నామని ట్రస్ట్ కో ఆర్డినేటర్లు స్పష్టం చేశారు. శనివారం ధర్మపురి క్షేత్రంలో ఎస్ హెచ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఆగస్టు 5 తేదీన పోలీస్ శాఖ మరియు ఎల్. ఎం. కొప్పుల సోషల్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోవు మెగా జాబ్ మేళా గురించి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడిన అంశాలను ట్రస్ట్ కో ఆర్డినేటర్లు ఖండించారు. స్వచ్ఛంద సేవా సంస్థలను, సేవా కార్యక్రమాలను రాజకీయ కోణంలో చూడటం జీవన్ రెడ్డి లాంటి నేతకు తగదన్నారు. ప్రభుత్వ శాఖలు, ఎన్జీఓల సహకారంతో ప్రజా సేవా కార్యక్రమాలు చేయటం సాధారణమైన విషయం అనీ దీనిని రాజకీయ కోణంలో చూస్తూ విమర్శించటం తగదన్నారు. రాజకీయాలకు అతీతంగా వివిధ ఆర్గనైజేషన్ లతో



కలిసి చేస్తున్న సేవా కార్యక్రమాలను జీవన్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచన చేయటం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎల్.ఎం. కొప్పుల సోషల్ సర్వీస్ కో ఆర్డినేటర్లు మామిడాల రవీందర్, కుసుమ శంకర్, నక్క రాజు, గంగాధర రాజేశం, లక్ష్మణ్, రమాదేవి, స్వేచ్ఛ, సుమలత, కాంపెల్లి అపర్ణ, సత్యాచారి, రాజారామ్, జాడి శ్రీనివాస్, నూతి మల్లన్న, జూపాక సుదర్శన్, దుంపేటి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి ని కలిసిన మెట్ పల్లి మత్స్య పారిశ్రామిక అధ్యక్షుడు



**మెట్ పల్లి జూలై 22 (ప్రజామంటలు):**
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు మెట్ పల్లి పట్టణ 14వ వార్డులో గంగాపుత్ర మత్స్య పారిశ్రామిక పట్టణ అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ పర్రె శంకర్ ను అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మొదటిసారిగా స్వగృహానికి విచ్చేసిన జువ్వాడి నర్సింగరావు ఇటీవల మెట్ పల్లి మత్స్య పారిశ్రామిక అధ్యక్షుడిగా మత్స్య పారిశ్రామిక జిల్లా డైరెక్టర్ గా ఇటీవల ఎన్నికైన పర్రె శంకర్ ని మొదటిసారి కలిసిన సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జట్టిలింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, పాతకాల ప్రకాష్, కంబ సురేష్ పలువురు పాల్గొన్నారు.

# రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం



**చొప్పదండి జూలై 22 (ప్రజామంటలు):**
చొప్పదండి మండలంలోని సాంబయ్యపల్లి గ్రామపంచాయతీ నందు రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరుపబడింది. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ చొప్పదండి గౌరవ అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ.... ప్రభుత్వం పౌరహక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం షెడ్యూల్డ్ కులా లు మరియు జాతుల చట్టాలు పౌర హక్కుల పై పరిరక్షణ చట్టంపై వివిధ వర్గాల్లో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని దీవివలన అందరిలో అవగాహన కలుగుతుందని, ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉండే విధంగా మంచి సమాజాన్ని నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ రు, పోలీస్ శాఖా వారు, గ్రామ కార్యదర్శి అక్షిత, వివో కవిత, వార్డ్ సభ్యులు, దళిత సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో దాశరథి జయంతి వేడుకలు




**జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు):**
దాశరథి జయంతి ని పురస్కరించుకొని నేడు జగిత్యాల చుక్క రామయ్య స్పేస్ పాఠశాలలో శ్రీశ్రీ కళావేదిక జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రయువజన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి చోళేశ్వర్ అధ్యక్షతన దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీశ్రీ కళా వేదిక ప్రధాన కార్యదర్శి కట్ట వేణు మాట్లాడుతూ.... దాశరథి సినీసాహిత్యాన్ని, స్మరించుకుంటూ ఆనాటి సినీ సాహిత్యంలో తెలంగాణ యాస భాష ను చొప్పించి తనదైన శైలిలో సినీ గీతాల రచన చేసారని గుర్తు చేశారు. రాజమౌళి మాట్లాడుతూ.... దాశరథి సాహిత్యం, వారి భాష, ధైర్యసాహసాలను గూర్చి వివరించారు. సంద రాజేందర్ దాశరథి గారి జీవితవిశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కవులు కట్ట వేణు, చింతల గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్, సాహితీ అభిమానులు పాల్గొని వారిని స్మరించుకున్నారు.

# పలువురు నాయకులను కలిసిన జువ్వాడి నర్సింగ్ రావు



**మల్లాపూర్ జులై 22 (ప్రజామంటలు):**
మల్లాపూర్ మండలం రాఘవపేట్ గ్రామ మాజీ ఎంపీటీసీ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. వారి వెంట మల్లాపూర్ మండల మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతి రెడ్డి. మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ ఎంపీటీసీ మల్లయ్య, సురకంటి లింగ రెడ్డి, మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, మెట్ పల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - కోరుట్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి నిషాంత్ కార్తికేయ

**కోరుట్ల టౌన్ జులై 22 (ప్రజామంటలు):**
గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి నిషాంత్ కార్తికేయ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు నిండు కుండలా మారి ప్రవహిస్తున్నాయని బయటకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ వర్షాల వల్ల నిలిచి ఉన్న నీటిలో దోమలు తయారు అయ్యి అంట వ్యాధులు సోకే ప్రమాదం ఉందని అందుకే పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని సూచించారు. అలాగే విద్యుత్ స్తంబాలను తాకవద్దని, ఇంట్లో తడి చేతులతో ఎలక్ట్రిక్ వస్తువులు ముట్టుకోవద్దని తెలిపారు. మున్సిపల్ అధికారులు, విద్యుత్ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ వారు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.

---

# ఉద్యోగ ఉపాధ్యాయులకు త్వరలో పీఆర్సీ 2023 సంవత్సరానికి సభ్యత్వ నమోదు



పిఆర్టియూటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పిఆర్ టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి మరియు బోయినపల్లి ఆనందరావు లు అర్బన్ మండలంలోని, జెడ్పిహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ా%. ఉ ద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న ఐ.ఆర్. తో కూడిన పిఆర్సిని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల చివరి వరకు పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేస్తుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో, మొదటి ఉపాధ్యాయ సంక్షేమ సభ్యత్వం %ు% క్రియాశీల సభ్యత్వం ను ధరూర్ క్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల లక్ష్మీనారాయణ కు పిఆర్ టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వూటూరి మహేష్, జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, పవన్, పిప్పరి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# న్యాయ సేవా అధికార సంస్థ జనగామ సబ్ జైలు సందర్శన



**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రవీంద్ర శర్మ , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్, సబ్ జైలు జనగామ సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు ల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ రికార్డులు వివరాలు, స్టాఫ్ వివరాలు వారి విధి విధానాలు తెలుసుకున్నారు. జైలు స్టోర్ రూమ్ వంటగది, నివాస గది, వినోద గది, మూత్రశాలలు, స్నానపు గదులు, ఖైదీలకు చేసే వంటలను, మెను ప్రకారం ఇస్తున్నారో లేదో ఖైదీల నుండి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉన్న న్యాయపరమైన హక్కులు, బాధ్యతలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ మాట్లాడుతూ ఏవైన సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సబ్- జైల్ లో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ కృష్ణకాంత్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది ఇట్టబోయిన జ్యోత్స్న, రాగళ్ళ శ్రీహరి, నారమం కళ్యాణి పాల్గొన్నారు.

---

# తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ జన్మదినం

### -శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఎల్కతుర్తి జూలై 22 (ప్రజామంటలు):**
మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద అందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ మేకల స్వప్న. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ గారి వేన్నంటి ఉండి రాష్ట్ర సాధన కోసం తన వంతు పాత్ర పోషించారని వారు నిండు నూరేళ్ళు జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నాగేష్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మహిళ సర్పంచులు, మహిళా ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పిట్టల మహేందర్, రాజు, రాజేశ్వర్ రావు, దేవేందర్ రావు, కొమురయ్య, ప్రతాప్, సాంబమూర్తి, చంద్రమౌళి యాదవ్, రవీందర్ రెడ్డి, సమ్మయ్య, రాజమౌళి, శ్రీనివాస్, ఐలయ్య, సూరయ్య, చేరాలు, యూత్ నాయకులు శ్రీకాంత్, ఆర్కె ప్రవీణ్, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# ధర్మపురి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సిగిరి అంజిత్ కుమార్ బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బిర్సార్ తిరుపతి నియామకం



**బుగ్గారం జూలై 22 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన సిగిరి అంజిత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శిగా, గోపులాపూర్ గ్రామానికి చెందిన బిర్సార్ తిరుపతి ని మండల యూత్ అధ్యక్షులుగా నియమించారు. శనివారం ధర్మపురిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వారికి ధర్మపురి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సింహారాజు ప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల అధ్యక్షులు వేముల సుభాష్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి నాయకులు కండ్లె మదన్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, గోవిందుల రమణ, బీర్సార్ శ్రీనివాస్, నక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ కి అర్హత సాధించిన జ్యోతి హై స్కూల్ విద్యార్థిని టి. సంజన




**జగిత్యాల జులై 22 (ప్రజామంటలు):**
పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన 8 వ తరగతి విద్యార్థిని టి. సంజన, తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ చూపించి, పాండిచ్చేరి లో 03-08-2023 నుండి 09-08-2023 వరకు జరిగే 48 వ సబ్ జూనియర్ నేషనల్ లెవెల్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ కి అర్హత సాధించారు. ఇందుకు సికింద్రాబాద్ లో గల వైఎంసిఎ లో ఈ నెల 24-07-2023 నుండి శిక్షణ శిబిరం ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 19 మందిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలో జగిత్యాల జిల్లా నుండి ఒక్కరే ఉండటం, జగిత్యాల జిల్లాకే గర్వ కారణం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హారి చరణ్ రావు విద్యార్థి టి. సంజన ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, విద్యార్థిని తండ్రి రవీందర్ రావు పాల్గొన్నారు.

---

# జనగామ రైల్వే స్టేషన్ సమస్యలపై డిఆర్ఎమ్కు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్



**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
జనగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల నూతన పదవి బాధ్యతలు స్వీకరించి జనగామ రైల్వే స్టేషన్ కి వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎమ్ భారదేశ్ కుమార్ జైన్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి జనగామ రైల్వే స్టేషన్లలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చింతకింది మల్లేష్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, జనగామ పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనారిటీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ షరీఫ్, ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జనగామ పట్టణ అధికార ప్రతినిధి వేముల మల్లేష్, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు అజారుద్దీన్, జనగామ పట్టణ కాంగ్రెస్ నాయకులు రఘు ఠాగూర్, కొండ శ్రీను, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌద మహేష్, ఎండీ అజామ్ పాల్గొన్నారు.

---

# రిజర్వాయర్ల నుండి దిగువకు నీటి విడుదల

**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
జనగామ జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చీటాకోడూరు, గండిరామారం రిజర్వాయర్లకు వరద నీరు వచ్చి చేరడంతో ఈ రోజు చిటాకోడూరు రిజర్వాయర్ నుండి (4) గేట్ల, గండిరామారం రిజర్వాయర్ నుండి (2) గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. జనగామ ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోని గండీరామారం, బొమ్మకూరు, చీటకోడూరు, నవాబుపేట, స్టేషన్ ఘన్పూర్, అశ్వరావు పల్లి, మైలారం (7) రిజర్వాయర్ల వద్ద డీఈలు,ఏఈలు, సంబంధిత సిబ్బంది షిఫ్టుల వారిగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని తనిఖీ చేస్తూ పరిస్థితులను బట్టి నీటిని విడుదల చేయుట సిద్ధంగా ఉన్నారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నామని సూపర్డెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ సుధీర్, ఈఈ మంగిలాల్ తెలిపారు.

---

# అభివృద్ధి పనులకు నిధుల మంజూరుకై మంత్రి హరీష్ రావు కువినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**హైదరాబాద్ జులై 22 (ప్రజామంటలు):**
జగిత్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ను హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ. నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

---

# వైభవంగా గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు



**కోరుట్ల టౌన్ జులై 22 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతన దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయార్చకులు బీర్ నంది నరసింహాచారి, శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో గోదాదేవికి పంచామృత, ఫల రస అభిషేకాలు, ప్రత్యేక పూజలు, గాజులతో అర్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పల్లకి సేవలో దేవాలయం చుట్టూ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి, ఆండాల్ గోష్టి సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# జగిత్యాలలో భక్తి శ్రద్ధలతో మొహర్రం వేడుకలు

### - మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ జాతీయ గీతాలాపన చేసిన పెద్దపులి వేషధారణలు



**జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు):**
మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం సందర్భంగా పీర్ల వద్ద వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో పలువురు పెద్దపులి వేషధారణ వేసి స్వామివారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. జిల్లా కేంద్రంలో పీర్ల వద్ద భక్తులు మొక్కులు చెల్లించారు. స్థానిక టవర్ సర్కిల్ వద్ద ప్రతిరోజూ 9.30 నిమిషాలకు జరిగే జాతీయ గీతాలాపన సందర్భంగా పులి వేషధారణ వేసి జాతీయ గీతంలో పాల్గొని తమ దేశభక్తి ని చాటుకున్నారు.

---

# పటేల్ గూడెం - కుందారం గ్రామాల మధ్యలో లో లెవెల్ రహదారి మళ్లింపు



**జనగామ జూలై 22 (ప్రజామంటలు):**
జనగామ జిల్లాలలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చిటాకోడూరు రిజర్వాయర్ గేట్లు ఎత్తిడంతో వరద ప్రవాహం పెరగడంతో ప్రజల సౌకర్యార్థం వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా లింగాల గణపురం మండలం, పటేల్ గూడెం- కుందారం గ్రామల మధ్యలో లో లెవెల్ రహదారిని మళ్ళించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పటేల్ గూడెం- కుందారం గ్రామాలలో తీసుకుంటున్న చర్యల గురించి స్వయంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేసి ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఇంజనీరింగ్,రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తాసిల్దార్ వినయలత, ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

---

# డిఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు



**జగిత్యాల జూలై 22 (ప్రజామంటలు):**
పోలీసులు, పాత్రికేయులు ఒకరికొకరు సహకరించుకొని స్నేహపూర్వక వాతావరణంలో సమాజ హితానికి పాటుపడుదామని జగిత్యాల నూతన డిఎస్పీ ఎన్. వెంకటస్వామి అన్నారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు ప్రతినిధులు ఎన్. జైపాల్, తిరునగరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్ లు డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి జగిత్యాల నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు



హనుమకొండ: వరంగల్‌లో కుక్కల బెడద తగ్గించేందుకు ప్రతి సంవత్సరం కోట్లు ఖర్చు చేస్తున్నా.. ప్రజలకు మాత్రం కుక్క కాట్లు తప్పడం లేదు. నగరంలో ఏ గల్లీలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట కుక్కలు దాడి చేయడం జరుగుతూనే ఉంది. సగటున నెలకు 600 మంది కుక్కకాటుతో ఎంజీఎంకు పరుగులు తీస్తున్నారు. గురువారం ఒక్క రోజే హనుమకొండ రెడ్డి కాలనీలో 35 మంది కుక్కకాటుకు గురయ్యారు. సాధారణ, చర్మవ్యాధులు ఉన్న కుక్కలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన ఆఫీసర్లు నిర్లక్ష్యం చేయడం వల్లే రోజురోజుకు బాధితులు పెరిగిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 70 వేల వరకు కుక్కలు ఉన్నట్లు గతంలో ఆఫీసర్లు గుర్తించారు. కానీ ప్రస్తుతం 22 వేలు మాత్రమే ఉన్నాయని ఆఫీసర్లు చెబుతుండగా, ఇప్పటివరకు స్టెరిలైజేషన్ పూర్తైనవే 30 వేలకు పైగా ఉన్నాయి. దీంతో అసలు నగరంలో ఎన్ని కుక్కలు ఉన్నాయో ఆఫీసర్ల వద్దే సరైన సమాచారం లేకుండా పోయింది. ఒక్కో డివిజన్‌లో సుమారు వెయ్యి వరకు కుక్కలు ఉన్నాయని స్థానికులు చెబుతుండగా, ఇందులో 30 నుంచి 40 శాతం వరకు వివిధ రకాల వ్యాధులు సోకినవే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. చెత్తకుప్పలు పేరుకుపోవడం, చికెన్, మటన్ వ్యర్థాలను తినడం వల్లే కుక్కలు వ్యాధుల బారిన పడుతున్నట్లు ఆఫీసర్లు చెబుతున్నారు. ఇలాంటి వాటిని పట్టుకొని ట్రీట్‌మెంట్, స్టెరిలైజేషన్ చేయించాల్సిన ఆఫీసర్లు పట్టించుకోవడం లేదు. అంతేగాకుండా ఇన్‌ఫెక్షన్ ఉన్న వాటికి, లేని వాటికి ఒకే చోట స్టెరిలైజేషన్ చేపట్టడం వల్ల రోగాల బారిన పడుతున్న కుక్కల సంఖ్య పెరిగిపోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వరంగల్ నగరంలో కుక్కల నియంత్రణకు చింతగట్టు క్యాంప్ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ పక్కన 2018లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అప్పటినుంచి 30 వేల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే ఈ స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టే పనిని బల్దియా ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. కుక్కలను పట్టుకొచ్చిన మొదటి రోజు అబ్జర్వేషన్, రెండో రోజు స్టెరిలైజేషన్, మూడో రోజు రేబిస్ వ్యాక్సిన్ వేయాల్సి ఉంటుంది. ఇలా ఒక రోజు 25 నుంచి 30 కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తుంటారు. అయితే ఈ సెంటర్‌లో కుక్కలు ఉన్నన్ని రోజులు వాటికి ఆహారం, సర్జరీ, సిబ్బంది వేతనాలు అన్నీ కలిపి ఒక్కో కుక్కకు దాదాపు రూ.800 చొప్పున బల్దియా సదరు ఏజెన్సీకి చెల్లిస్తోంది. గత ఐదేండ్లలో 30,719 కుక్కలకు స్టెరిలైజేషన్ చేయగా.. దాదాపు రూ.2.5 కోట్లు చెల్లించారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసినా కుక్కల సంఖ్యను నియంత్రించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్టెరిలైజేషన్ చేసిన కుక్కలనే మళ్లీ మళ్లీ తీసుకెళ్తూ నిధులను గాయబ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# మండుతున్న కూరగాయల ధరలు



కాకతీయఖని,: భూపాలపల్లి జిల్లాలో కూరగాయల పంటల సాగు అంతంత మాత్రంగానే ఉంది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. జిల్లాలో సుమారు నాలుగు లక్షలకు పైగా ప్రజలు ఉన్నారు. వీరు తినడానికి సంవత్సరానికి సుమారు 48,762 టన్నుల కూరగాయలు అవసరమని ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం సంవ త్సరానికి 3,674 టన్నుల కూడగాయలు మాత్రమే జిల్లా వ్యాప్తంగా పండుతున్నాయని తెలిపారు. ఇంకా 45,088 టన్నుల కొరత ఉందని అంచనా వేశారు. కూరగాయల పంటలు ఇక్కడ అంతంతమాత్రంగానే ఉండటంతో మనకు కావాల్సినవి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 11 మండలాలు ఉన్నాయి. వీటిలో ఏడాది (2021-22 యాసంగి, వానాకాలం)లో 251.5 ఎకరాల్లో కూరగాయలను పండించారు. భూపాలపల్లి మండలంలో యాసంగిలో 13 మంది రైతులు 5.16 ఎకరాల్లో, వానాకాలంలో 49 మంది రైతులు 15.25 ఎకరాల్లో కూరగాయల సాగు చేశారు. చిట్యాల మండలంలో యాసంగిలో 13 మంది రైతులు 13.14 ఎకరాలు, వానాకాలంలో 15 మంది రైతులు 8.39 ఎకరాల్లో కూరగాయలను పండించారు. గణపురం మండలంలో యాసంగి సీజన్‌లో ఇద్దరు రైతు లు 1.24 ఎకరాలు, వానాకాలంలో 8 మంది రైతులు 4.1 ఎకరాల్లో కూరగాయల సాగు చేశారు. అలాగే మొగుళ్లపెల్లి మండలంలో యాసంగిలో నలుగురు రైతులు 2.37 ఎకరాలు, వానాకాలంలో ఐదుగురు రైతులు 2.27 ఎకరాల్లో కూరగాయలను పండించారు. రేగొండ మండలంలో యాసంగిలో 47 మంది రైతులు 40.23 ఎకరాలు, వానాకాలంలో 28 మంది రైతులు 21.14 ఎకరాలు, టేకుమట్ల మండలంలో యాసంగిలో 30 మంది రైతులు 19.28 ఎకరాలు, వానాకాలంలో 10 మంది రైతులు 5.03 ఎకరాల్లో కూరగాయలను పండించారు. కాటారం మండలంలో యాసంగిలో 25 మంది రైతులు 16.22 ఎకరాలు, వానాకాలంలో 136 మంది రైతులు 31.23 ఎకరాల్లో కూరగాయలను పండించారు. మల్హార్ మండ లంలో యాసంగిలో 24 మంది రైతులు 17.26 ఎకరాలు, వానాకాలంలో 77 మంది రైతులు 34.1 ఎకరాలు, మహాముత్తారం మండలంలో యాసంగిలో నలుగురు రైతులు 6.18 ఎకరాలు, వానాకాలంలో ముగ్గురురైతులు 0.15 ఎకరాలు, పలిమెల మండలంలో యాసంగి సీజన్‌లో నలుగురు రైతులు 0.03 ఎకరాలు, వానాకాలంలో ఒక రైతు 0.08 ఎకరాల్లో కూరగాయలను పండించారు. అలాగే మహదేవపూర్ మండలంలో యాసంగిలో ఎవరూ కూరగాయల సాగుచేయలేదు. వానాకాలంలో 10 మంది రైతులు 5.31 ఎకరాల్లో కూరగాయలను పండించినట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.

# హరితహారం లక్ష్య సాధనకు ప్రణాళికలు సిద్ధం



కరీంనగర్ : హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అధికారులకు సూచించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో హ రితహారం, పల్లె ప్రకృతి వనం, ఉపాధిహామీ పనులు, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించి, నిర్దేశించిన 43 లక్షల 70 వేల లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, అదనపు ప్రకృతి వనాలను, రోడ్లకు ఇరువైపులా అవసరమైన ప్రతి ప్రదేశంలో మొక్కలు నాటడానికి స్థలాలను గుర్తించి అంచనాలు తయారు చేసుకోవాలన్నారు. కంటి వెలు గు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని, అకాల వర్షాలతో సమస్యలు ఎదురవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులు హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. మే డే సందర్భంగా కృషి భవన్‌లో సీఎస్‌సీసీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్మిక ఆత్మీయ సం బరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల కోసం మూడు రోజులపాటు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు కార్మిక ఆత్మీయ సంబరాల్లో భాగంగా నుంచి 3 వరకు సీఎస్సీ ఆధ్వర్యంలో 3,200 విలువ గల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కా ర్మికుల సంక్షేమ బోర్డు సంక్షేమ పథకాలు సహజ మరణం కింద ఒకరికి 1,30,038 రూపాయల చొప్పున మొత్తం 20 మంది

లబ్ధిదారులకు 26,00,769 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశామని, ప్రసూతి లబ్ది కింద 161 మందికి 48,36,118 రూపాయలు, వివాహ కానుక కింద 42 మందికి 12,61,596 రూపాయలు జమ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. జిల్లా హ్యాండ్లూమ్ శాఖాధికారి జి సంపత్ జౌళిశాఖలోని 118 మంది లబ్ధిదారులకు 8,44,000 రూపాయల చెక్కును కార్మికులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జిల్లా చేనేత శాఖ అధికారి సంపత్‌కుమార్, ఏఎస్‌సీ హెల్త్ కేర్ కో ఆర్డినేటర్ బాబ, సహాయ కార్మిక కమిషనర్ ఎం కోటేశ్వర్లు, కార్మిక శాఖాధికారులు నజీర్ అహ్మద్, డి చక్రధర్ రెడ్డి, డి చందన పాల్గొన్నారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు!



కరీంనగర్ :ఒకవైపు అకాల వర్షాలు చేతికి వచ్చిన పంటను నేలపాలు చేస్తున్నాయి. కోతలు పూర్తయి కొనుగోలు కేంద్రాలకు, కల్లాలకు చేరిన వరి ధాన్యాన్ని తేమ ఉందని, తడిసిందని కొనకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తున్నది. భారీ ఆశలతో యాసంగి వరిసాగు చేపట్టిన రైతులు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లావ్యాప్తంగా గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చివరి గింజ వరకు కొంటామని ప్రభుత్వం ప్రకటించినా గడిచిన 13 రోజులుగా కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. వరుసగా కురుస్తున్న అకాల వర్షాలకు వరిపైరు గింజలతోసహా నేలరాలి రైతులను తీవ్ర నష్టాలపాలు చేసింది. పంట నూర్పిడి అయిన ధాన్యం కల్లాల్లోనే తడిచి పోతున్నది. జిల్లావ్యాప్తంగా అకాల వర్షాలకు 42,473 ఎకరాల్లో వరి పైరు చేతికి రాకుండా పోయింది. రబీలో 2 లక్షల 62 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేయగా, వ్యవసాయశాఖ ఎకరాకు 23 క్వింటాళ్ల చొప్పున సుమారు 6 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసింది. ఇందులో విత్తన ధాన్యం, మిల్లర్లు కొనే ధాన్యం, రైతులు స్వంత అవసరాలకు ఉంచుకునే ధాన్యం పోనూ 4.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉంటుందని అంచనా వేశారు. 42,473 ఎకరాల్లో వరిపైరు అకాల వర్షాలకు నష్టపోవడంతో సుమారు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా మార్కెట్‌కు వచ్చే అవకాశాలు లేవు. జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కోసం 349 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఈ నెల 16 నుంచి ఇప్పటి వరకు 337 కేంద్రాలను ప్రారంభించారు. వీటిలో 88 కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. ఇప్పటి వరకు 862 మంది రైతులకు సంబంధించిన 5,471 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. 11.27 కోట్ల రూపాయల విలువచేసే ఈ ధాన్యం కొనుగోలు చేసినా ఇప్పటి వరకు ఎవరికి డబ్బు చెల్లించలేదు. కోతలు వేగవంతంగా సాగుతుండడంతో అన్ని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి చేరింది. తడిసిన ధాన్యాన్ని, తేమ ఎక్కువ ఉన్న ధాన్యాన్ని తీసుకోవడానికి రైస్ మిల్లర్లు అంగీకరించడం లేదని కొనుగోలు కేంద్రాల్లో వాటిని కొనడం లేదు. దీంతో రైతులు వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు పడాల్సి వస్తున్నది. ఆయా కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం ఆరుతూ, తడుస్తూ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇంకా వర్షాలు కురిసేత అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటిస్తుండడంతో చాలామంది రైతులు కల్లాలలోనే ధాన్యాన్ని వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికి 2060, బి గ్రేడ్ ధాన్యానికి 2030 రూపాయలు మద్దతు ధరగా ప్రకటించింది. గ్రామాల్లో వ్యాపారులు క్వింటాలుకు 1,650 రూపాయల నుంచి 1,800 రూపాయల వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. అయినా వర్షాల భయంతో రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ అధికంగా ఉందనే కారణంగా 40 కిలోల బస్తాకు 42 నుంచి 44 కిలోలు తూకం వేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ రోజులు ఉంచితే ధాన్యం మరింత నల్లబడి కొనేవారే లేకుండా పోతారని, తరుగు ఎక్కువ తీసినా ధాన్యం విక్రయించుకుంటున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాలన్నింటిలో వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా చూడాలని, వర్షానికి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ప్రకటనలు తప్ప కొనుగోళ్లపై పట్టింపేది..?

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



సారంగాపూర్: ప్రభుత్వం ఓవైపు తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటనలు చేయడమే తప్ప క్షేత్ర స్థాయిలో ఎక్కడ జరగడంలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. మండలంలో అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, కొట్టుకుపోయిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. ప్రభు త్వం ధాన్యం సేకరణను ఆదాయ మార్గం కోసం తప్ప రైతులకు సేవ దృక్పథంలా కనబడటం లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని అర్ప పల్లి గ్రామంలో ధాన్యం నెల రో జులు అవుతున్నా ఇప్పటికీ తూకం ప్రారంభం కాకవపోవడంతో అకాల వర్షానికి ధాన్యం కొ ట్టుకు పపోయింది. దీంతో గ్రామంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎఫ్‌సీఐ, రూ,5, రాష్ట్ర ప్రభుత్వం, రూ6 మొత్తం రూ,11 అం దింపజేస్తే రైతుపై కేవలంరూ,5 భారం ఉండేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ ఎఫ్‌సీఐ అందించే, రూ5ను చెల్లించకుండా రైతులపై భారంవేస్తూ నిలువుదోపిడీ చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయి ఉం టే సంబంధిత శాఖ అధికారులు ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేక రిం చలేదని మం డిపడ్డారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న మోసాలపై విచారణ జరపాలని కలెక్టరుకు లేఖ రాస్తానని పేర్కొన్నారు. రాష్టంలో ఫసల్ బీమా పథకం అమలు చే యక పోవడంతోనే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందడం లేదన్నారు. జిల్లాలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు పడుతుంటే ఆర్డీవో, తహసీల్దార్ అధికారులు మాత్రం పర్యటించక పోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వ్యవశాయశాక అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించాలని కోరారు. సంబంధిత డీఆర్డీవో, సివిల్ సప్లయ్ అధికా రులతో మాట్లాడి సమస్యలను వివరించారు. ఎమ్మెల్సీ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు రాంచందర్‌రెడ్డి, నాయకులు పూర్ణచందర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## ఐదేళ్లలో 1.4 కోట్ల

# ఉద్యోగాలు ఫట్ : డబ్ల్యుఇఎఫ్ నివేదిక

జెనివా : వచ్చే ఐదేళ్లలో 1.4 కోట్ల ఉద్యోగాలు పోవచ్చని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) అంచనా వేసింది. కృత్రిమ మేధ, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, ఇతర ఆధునిక టెక్నాలజీ వల్ల కార్మికుల మార్కెట్‌లో పెను మార్పులు చోటు చేసుకోవచ్చని విశ్లేషించింది. అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ప్రమాదంపొంచి ఉందని పేర్కొంది. వచ్చే ఐదేళ్లలో దాదాపు 44 శాతం మంది ఉద్యోగుల నైపుణ్యాలకు కాలం చెల్లనుందని తెలిపింది. 800 కంపెనీల్లోని 1.1 కోట్ల మంది కార్మికులపై ఈ సర్వే చేపట్టినట్లు తెలిపింది. 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్' పేరిట విడుదల చేసిన ఈ రిపోర్ట్ ప్రకారం.. 2027 నాటికి 8.3 కోట్ల ఉద్యోగాలు పోనున్నాయి. ఇదే సమయంలో కొత్తగా6.9కోట్ల ఉద్యోగాలు రానున్నాయి. నికరంగా 1.4 కోట్ల ఉద్యోగులు అంటే మొత్తం పని వాళ్లలో రెండు శాతం మంది ఉపాధి పోనుంది. ప్రస్తుత దశాబ్దం ఆరంభంలోనే ఉద్యోగాల కల్పనకు కరోనా, ఆటోమేషన్ రూపంలో పెద్ద సవాళ్లు ఎదురయ్యాయి. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు పావు వంతు ఉద్యోగాల్లో మార్పులు చోటుచేసుకోవచ్చు.
ద్రవ్యో ల్బణం ఆర్థిక వృద్ధిలో మందగమనం, సరఫరా కొరతలు సవాల్ విసురు తాయి. వ్యాపారాల్లో మార్పులు పూర్తిగా నూతన సాంకేతికతల



అమలుపైనే ఆధారపడతాయి. వచ్చే ఐదేళ్లలో 75శాతం కంపెనీలు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధను ఉపయోగించుకోనున్నాయి. పునరు త్పాదక ఇంధన ఇంజినీర్లు, సౌర ఇంధన స్థాపన, వ్యవస్థల రంగాలల్లో ఇంజనీర్లకు డిమాండ్ పెరగనుంది.
ఆటోమేషన్ దెబ్బతో బ్యాంక్‌ల్లో నగదు లెక్కించే క్లర్కు పోస్టులు, పోస్టల్ సేవల్లోని క్లర్కులు, టికెట్ క్లర్కులు, డేటా ఎంట్రీ క్లర్క్ ఉద్యోగాల్లో భారీగా తొలగింపులు చోటు చేసుకోనున్నాయి. విద్యా, వ్యవసాయం, డిజిటల్ కామర్స్, వాణిజ్య రంగాల్లో ఉద్యోగాల కల్పన నమోదు కానుంది.

## ఫిలీప్పీన్స్‌లో విద్యుత్ అంతరాయం...

# డజన్లకొద్దీ విమానాలు రద్దు



మనీలా : ఫిలీప్పీన్స్‌లోని అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం మనీలా విమానాశ్రయంలో విద్యుత్ అంతరాయం వల్ల డజన్ల కొద్దీ విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు సమాచారాన్ని విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. పవర్ కట్ వల్ల దేశీయ సిబూ పసిఫిక్ విమానాలు సుమారు 40,టెర్మినల్ 3 రద్దైనట్లు అధికారులు తెలిపారు. అయితే విద్యుత్ అంతరానికి గల కారణాలను స్పష్టంగా చెప్పకుండా.. విమానాలు రద్దయ్యే అవకాశమున్నట్లు మనీలా నినోరు అక్వినో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఫేస్‌బుక్‌లో ఓ ప్రకటనను విడుదల చేసింది. ప్రస్తుతం విమానాశ్రయంలో ఎయిర్‌లైన్, ఇమ్మిగ్రేషన్ కంప్యూటర్‌లు పాక్షికంగా పనిచేస్తాయి. కానీ వచ్చిపోయే ప్రయాణీకులకు సేవలందించే విధంగా కంప్యూటర్‌లు పనిచేయడం లేదు. దీంతో ప్రయాణీకులు తమ ప్రయాణాలను తాత్కాలికం గా వాయిదా వేసుకోవాలని మనీలా విమానాశ్రయం విడుదల చేసిన ప్రకటన తెలిపింది. ఈ విమానాల రద్దు వల్ల.. ఈ వారాంతంలో.. సందర్భంగా వచ్చిన సెలవుల రీత్యా బయటకు వెళ్లిన ప్రయాణీకులు తిరిగి తమ ఇళ్లకు చేరుకోవడానికి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మనీలా ఎలక్ట్రిక్ కంపెనీ విద్యుత్ అంతరాయానికి గల కారణాల్ని పరిశీలిస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు వెల్లడించారు. అయితే సెబు విమానాల్లో వెళ్లే ప్రయాణీకులకు ఆ విమానాలు రద్దు అవ్వడం వల్ల టికెట్ బుక్ చేసుకున్న వారి డబ్బును సెబూ విమానయాన సంస్థ తిరిగి చెల్లించనుంది.కాగా, బాధిత ప్రయాణీకులకు సహాయం చేస్తూనే విమానాశ్రయంలో'సాధ్యమైనంత త్వరగా విద్యుత్ కార్యకలాపాలనుతిరిగి పునరుద్ధరించాలని రవాణా కార్యదర్శి జైమ్ బటిస్టాను ఫిలిప్పిన్స్ ప్రెసిడెంట్ జూనియర్ ఫెర్డినాండ్ మార్కోస్ ఆదేశించినట్లు అధ్యక్ష కార్యాలయం విడుదల చేసిన ప్రకటన తెలిపింది.

# అమెరికా నిర్ణయాన్ని తిరస్కరించిన వెనిజులా అధ్యక్షుడు..



కారకాస్ : సిట్‌గో ఆయిల్ కంపెనీపై అమెరికా నిర్ణయాన్ని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తిరస్కరించారు. ప్రభుత్వం యాజమాన్యంలోని పిడివిఎస్ఎ అనుబంధ సంస్థ సిట్‌గోను ప్రతిపక్షాల యూనిటరీ రంగానికి బదిలీ చేయాలన్న అమెరికా నిర్ణయాన్ని ఖండించారు.కారకాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మదురో మాట్లాడుతూ.. ఈ నిర్ణయం వెనిజులా ప్రభుత్వాన్ని వంచించడమేనని అన్నారు. బగోటాలో సమావేశమైన అంతర్జాతీయ సదస్సు, వెనిజులాకు వ్యతిరేకంగా ఆంక్షలను ఎత్తివేయాలన్న ఏకగ్రీవ అభ్యర్థన ముఖంపై చెంపదెబ్బ అని అన్నారు. వెనిజులా ప్రజలందరి తరపున తాము సిట్‌గో ఆయిల్ కంపెనీ దోపిడీని తిరస్కరిస్తున్నామని అన్నారు.అమెరికాలో 10,000 కన్నా అధికమైన గ్యాసోలీన్ పంపులతో 8 బిలియన్ డాలర్ల కన్నా ఎక్కువ దోచుకుంటోందని, అలాగే ఏడాదికి 1 బిలియన్ డాలర్ కన్నా అధికంగా ఇచ్చే కంపెనీని దోచుకోవడమేనని .. ఈ నిర్ణయాన్ని సార్వభౌమాధికార దేశమైన వెనిజులా వ్యతిరేకిస్తోందని మదురో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది అక్టోబర్‌లో డెలావేర్ (తూర్పు అమెరికా) జిల్లా న్యాయమూర్తి లియోనార్డ్ స్టార్క్ సిట్‌గో పెట్రోలియం మాతృసంస్థ షేర్ల వేలం కోసం షెడ్యూల్‌ను ఆమోదిం చారు. 2019 నుండి వెనిజులాపై అమెరికా ఆంక్షలు అధికమయా యి. అప్పటి నుండి వెనిజులా ప్రభుత్వం చర్చల కోసం పిలుపునిస్తోంది.

# కృతిశెట్టి.. గ్లామర్ డోస్



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగేందుకు కృతి శెట్టి తెగ ప్రయత్నిస్తోంది. ఈ క్యూట్ అండ్ హాట్ బ్యూటీ ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్‌స్టార్‌గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ కావడంతో కృతి క్రేజ్ బాగా పెరిగిపోయింది. ఈ సినిమా విడుదల సమయంలో కృతి జస్ట్ టీనేజ్ గర్ల్. దీంతో చాలాఫ్రెష్ లుక్‌తో కనిపించి ఆకట్టుకుంది.అందం అమాయకత్వం కలబోసినట్లుగాఉండటంతో అందరికీ తెగ నచ్చేసింది. అప్పటి నుంచి చాలా కాలం అందరూ బేబమ్మ జపమే చేశారు.ఆ తర్వాత ఈ బ్యూటీకి ఆఫర్లు బాగానే క్యూ కట్టాయి. వరసగా కుర్ర హీరోల సరసన నటించేసింది. శ్యామ్ సింగరాయ్ బంగార్రాజు సినిమాలు హిట్ అయ్యాయి. కానీ ఆ తర్వాత మాచర్ల నియోజకవర్గం వారియర్ తాజాగా కస్టడీలు ఫ్లాప్ లు కావడంతో ఆమె గ్రాఫ్ కాస్త వెనకపడింది. అందుకు ఈ సారి నుంచి సినిమాల ఎంపిక విషయంలో చాలా కేర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. తన లుక్ మొత్తం కృతి మార్చేసింది. చాలా ఫిట్ గా మారింది. సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా మారింది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం మొదలుపెట్టింది. ఈ ఫోటోలు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. మొన్నటి మొన్న చీరలో అందరినీ మెస్మరైజ్ చేసిన ఈ బ్యూటీ తాజాగా లెహంగాలో మెరిసింది. బ్రౌన్ కలర్ పింక్ ఫ్లోరల్ కాంబినేషన్ లెహంగాకి మల్టీ కలర్ స్లీవ్ లెస్ జాకెట్ తో పెయిర్ చేసింది. హెయిర్ పోనిటైల్ గా టై చేసింది. ఇక చెవులకు పెద్ద జంకాలు ధరించింది. తన నడుము అందాల వరకు చూపిస్తూ ఫోటోలు షేర్ చేసింది. కాగా దానికి ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు ఆకట్టుకుంటోంది. మళ్లీ ఫ్రెష్ గా స్టార్ట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఫ్రెష్ గా స్టార్ట్ చేయడం అంటే కొత్త ప్లేస్ కి మారడం కాదని మైండ్ సెట్ మార్చుకోవడం అంటూ పేర్కొనడం గమనార్హం. ఈ ఫోటోలు ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం వరస ఫ్లాప్ లో డీలా పడిన కృతికి ఓ స్టార్ హీరోలో నటించే అవాకశం వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో కృతి పాత్ర కాస్తా గ్లామరస్గా ఉంటుందట. అందులో భాగంగా ఓ సన్నివేశంలో కథకు తగ్గట్లు కృతి బికినీలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమాలో బికినీ ధరించేందుకు నిర్మాతలు కృతికి రూ. 4 కోట్లు ఇచ్చేందుకు రెడీగా ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం రూమర్స్ మాత్రమే. దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# సైతాన్ వెబ్ సిరీస్ ట్రైలర్ కు ముహూర్తం ఫిక్స్..




కరోనా పుణ్యమా అని ఓటీటీలకు ఎక్కడలేని ఆదరణ పెరిగింది. ఒకప్పుడు థియేటర్‌ల నుంచి వెళ్లిపోయిన సినిమా టీవీల్లో చూడాలంటే కనీసం మూడు నుంచి నాలుగు నెలలు సమయం పట్టేది. కానీ ఓటీటీలు వచ్చాక వారం, రెండు వారాల్లోనే అరచేతిలోకి వచ్చేస్తున్నాయి. ప్రేక్షకులు కూడా ఓటీటీలకు బాగా అలవాటు పడిపోయారు. ప్రతీ వారం కొత్త సినిమా ఏది రిలీజవుతుందా అని తెగ వెతికేస్తున్నారు. ముఖ్యంగా ఓటీటీల్లో ఈ మధ్య వెబ్ సిరీస్‌ల ట్రెండ్ ఎక్కువైపోయింది. కంటెంట్ బాగుంటే ఐదారు గంటలైనా అలవోకగా చూసేస్తున్నారు. స్టార్ నటీనటులు కూడా వెబ్ సిరీస్‌లో నటించాలని తీవ్ర ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే వెబ్ సిరీస్‌లో ముఖ్యమైన అన్ని భాషల్లో స్ట్రీమింగ్ అవుతాయి. దాంతో తమ క్రేజ్ కూడా దేశ వ్యాప్తంగా పెరుగుతుందని భావిస్తున్నారు. కాగా తాజాగా అలాంటి వెబ్ సిరీస్ ఒకటి విడుదలకు సిద్ధమైంది. యాత్ర దర్శకుడు మహి వి రాఘవ్ రూపొందించిన సైతాన్ వెబ్ సిరీస్ జూన్ 15న డిస్నీ+హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. రివేంజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందట. అయితే బోల్డ్ కంటెంట్ కూడా కాస్త ఎక్కువ మోతాదులోనే ఉండనున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను ఆదివారం రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. రిషీ, శెల్లి, దేవయాని ఈ వెబ్ సిరీస్ లో ప్రధాన పాత్రలు పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు విశేష స్పందన వచ్చింది. ఇక ఇటీవలే విడులదైన సేవ్ ది టైగర్స్ అనే కామెడీ వెబ్ సిరీస్ ను కూడా రూపొందించింది మహి. వి. రాఘవే. ఈ వెబ్ సిరీస్ ఆశేశ ఆదరణ దక్కించుకుంది.

# ఐశ్వర్య.. ఇంకా టాప్ 10లోనే..



బాలీవుడ్ అందాల కథానాయిక ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ కి 2007లో వివాహం అయ్యింది. పెళ్లి తర్వాత ఆమె సినిమాలు చేస్తూనే వస్తోంది. 2011 తర్వాత ఓ నాలుగేళ్ళు మాత్రమే గ్యాప్ తీసుకుంది. మళ్ళీ 2015లో జజ్బా అనే మూవీతో రీఎంట్రీ ఇచ్చింది. అయితే సెకండ్ ఇన్నింగ్ లో హీరోయిన్ పాత్రలతో కాకుంటే తనకు మాత్రమే సాధ్యమయ్యే ఫిమేల్ సెంట్రిక్ పాత్రలకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. కమర్షియల్ సినిమాలలో నటిస్తోన్న కూడా కచ్చితంగా ఏదో ప్రాధాన్యత ఉన్న పాత్ర అయితేనే ఒప్పుకుంటుంది. ఇక ఈ బ్యూటీ చివరిగా పొన్నియన్ సెల్వన్ సిరీస్ లో నందిని పాత్రతో విలన్ గా ప్రేక్షకులకి చేరువ అయ్యింది. ఈ పాత్రలో ఆమె నెగిటివ్ షేడ్స్ లో అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో మెప్పించింది. మణిరత్నం ఎందుకు ఎక్కువగా ఐశ్వర్యరాయ్ ని తన సినిమాలలో తీసుకుంటారు అనేది నందిని పాత్ర చూస్తే తెలిసిపోతుంది. ఇదిలా ఉంటే 49 ఏళ్ళ వయస్సులో కూడా బాలీవుడ్ లో రెమ్యునరేషన్ పరంగా స్టార్ హీరోయిన్స్ గా ఐశ్వర్య రాయ్ పోటీ పడుతూ ఉండటం విశేషం. ఇక తాజాగా ఓ నేషనల్ మీడియా నిర్వహించిన సర్వేలో ఇప్పటికి బాలీవుడ్ లో అత్యంత ప్రజాదారణ ఉన్న హీరోయిన్స్ జాబితాలో టాప్ 10లో ఐశ్వర్యరాయ్ పేరు ఉండటం విశేషం. దీనిని బట్టి ఆమెకి ఏ స్థాయిలో ఫాలోయింగ్ ఉందో అర్ధం చేసుకోవచ్చు. ఇక రెమ్యునరేషన్ పరంగా కూడా ప్రస్తుతం టాప్ 10 హీరోయిన్స్ జాబితాలో ఐశ్వర్య రాయ్ ఉండటం విశేషం. ఆమె పొన్నియన్ సెల్వన్ కోసం ఏకంగా పది కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంది. ఓ విధంగా చెప్పాలంటే బాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ కంటే ఇది చాలా ఎక్కువ. ప్రస్తుతం 12 నుంచి 14 కోట్ల వరకు ఒక్కో సినిమాకి ఐశ్వర్యరాయ్ డిమాండ్ చేస్తుందంట. ఇక ఈ రెమ్యునరేషన్ లెక్కల ప్రకారం చూసుకున్న ఈమె టాప్ 8లో ఉండటం విశేషం. దీనిని బట్టి బాలీవుడ్ లో ఐశ్వర్య రాయ్ కి ఏ స్థాయిలో ఇమేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. సెలక్టివ్ గా సినిమాలు చేస్తున్నా కూడా ఫిమేల్ సెంట్రిక్ కథల వైపు ఐశ్వర్య రాయ్ ఎక్కువ దృష్టి పెడుతోంది. ఈనేపథ్యంలో ఆమెకి సోలోగా మంచి మార్కెట్ ఉంది. ఈ కారణంగానే ఎక్కువ రెమ్యునరేషన్ ఆఫర్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# రకుల్ కి ఎంత కష్టం వచ్చిందో..!



తెలుగులో యువ హీరోలతో కెరీర్ మొదలు పెట్టి స్టార్ క్రేజ్ తెచ్చుకున్న రకుల్ ప్రీత్ సింగ్ అంతే తొందరగా కెరీర్ గ్రాఫ్ పడిపోయేలా చేసుకుంది. కథల ఎంపికనో.. అమ్మడి ఫేట్ అనుకోవాలో తెలియదు కానీ రకుల్ కి టాలీవుడ్ లో పెద్ద షాకే తగిలింది. స్టార్ హీరోయిన్ గా కొద్దికాలం మాత్రమే వెలిగిన రకుల్ ఇప్పుడు తెలుగులో ఒక్క ఛాన్స్ వస్తే చాలని అనుకుంటోంది. ఈమధ్య బాలీవుడ్ లో కూడా వరుస సినిమాలతో సందడి చేస్తున్న రకుల్ అక్కడ కూడా ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేకపోతుంది. ఇక చేసేదేమి లేక రకుల్ తన అందాలకు పని చెప్పినట్టు తెలుస్తుంది. రకుల్ సోషల్ మీడియా పేజ్ వైపు ఓ లుక్కేస్తే ఈమధ్య అమ్మడు ఓ రేంజ్ లో రెచ్చిపోతూ ఫోటో షూట్స్ చేస్తుంది. ముఖ్యంగా రకుల్ ఈ కష్టం అంతా అవకాశాల కోసమే అన్నట్టు తెలుస్తుంది. రోజుకొక ఫోటో షూట్ తో తన గ్లామర్ ట్రీట్ అందిస్తున్న రకుల్ ఎలాగైనా సరే మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. అయితే ఈ ఫోటో షూట్స్ అమ్మడికి ఛాన్స్ లు వచ్చేలా చేస్తాయా అంటే ఏమో చెప్పలేం తెచ్చినా తేవొచ్చని అంటున్నారు కొందరు. కెరియర్ తొలినాళ్లలోనే సినిమాల పట్ల దూకుడుగా కనిపించిన రకుల్ స్టార్స్ సరసన కూడా సూపర్ అనిపించుకుంది. అయితే అదే ఫాం కొన్నాళ్లు కొనసాగిస్తుందని అనుకుంటే అమ్మడు కెరీర్ సడెన్ గా అయోమయంలో పడింది. తన కథల సెలక్షన్ కావొచ్చు.. సినిమాలు కావొచ్చు రకుల్ ఇమేజ్ ని డ్యామేజ్ చేశాయి. అయినా సరే పట్టు వదలకుండా అమ్మడు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈమధ్య సోషల్ మీడియాలో ప్రతి హీరోయిన్ రెచ్చిపోతూ ఫోటో షూట్స్ చేయడం కామన్ అయ్యింది. వారి దారిలోనే రకుల్ మరింత గ్లామర్ డోస్ అందిస్తూ సత్తా చాటుతుంది. మరి ఈ ఫోటో షూట్స్ ఆమెకు ఛాన్స్ రూపంలో మారుతాయా లేదా అన్నది చూడాలి. అవకాశాల సంగతి అటుంచితే రకుల్ చేస్తున్న ఈ హాట్ ఫోటో షూట్స్ నెటిజన్లకు మంచి ట్రీట్ అందిస్తున్నాయి. తెలుగులో అవకాశాల కోసం బాగా ట్రై చేస్తున్న రకుల్ ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ ఇక్కడ వారికి హింట్ ఇస్తుంది. విహారయాత్రల్లో కథానాయికల అందాల ప్రదర్శన ఎప్పుడూ హాట్ టాపిక్ గా మారుతుంది. వారిలో రకుల్ చేస్తున్న ఈ హాట్ షో కూడా ఆమెకు మంచి మైలేజ్ ఇస్తుంది.

# కీలక ఘట్టానికి 'దేవర'

షూటింగ్ నుంచి చిన్న విరామం దొరకగానే కుటుంబంతో వెకేషన్‌కు వెళ్లారు స్టార్ హీరో ఎన్టీఆర్. తాజాగా ఆ పర్యటన ముగించుకుని తిరిగివచ్చారు. తన కొత్త సినిమా 'దేవర' షెడ్యూల్ కోసం ఆయన సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఈ సినిమా పలు దఫాలుగా షూటింగ్స్ జరుపుకుంది. వీటిలో ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించారు.ఇక తాజా అప్‌డేట్ ప్రకారం ఈ వారంలోనే 'దేవర' కొత్త షెడ్యూల్ ప్రారంభించుకోనున్నారు. ఈ షెడ్యూల్‌లో విలన్ సైఫ్ అలీఖాన్, ఎన్టీఆర్, నాయిక జాన్వీ కపూర్ మధ్య కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారని తెలుస్తున్నది. సినిమాలో ఈ పార్ట్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుందని, అందుకే దర్శకుడు కొరటాల శివ పక్కాగా షూటింగ్ ప్లాన్ చేస్తున్నారట. ఎలాగైనా ఈ ఏడాది చివరి నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని టీమ్ భావిస్తున్నది. చిత్రీకరణతో పాటే నిర్మాణానంతర కార్యక్రమాలూ జరుపుతున్నారని సమాచారం.



# మరోసారి ప్రగ్యా పరువాల విందు...

టాలీవుడ్ హాట్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ ప్రగ్యా జైశ్వాల్. చేసిన సినిమాలు తక్కువే అయిన ఎక్కువగా ఈ బ్యూటీ గ్లామర్ రోల్స్ లోనే కనిపించింది. కెరియర్ ఆరంభంలో కంచె సినిమా ఆమెకి నటిగా గుర్తుండిపోయే సినిమా కాగా కమర్షియల్ సూపర్ సక్సెస్ అందుకున్న మూవీ అఖండ.
వీటిలో మధ్యలో జయ జానకి నాయకా సినిమాలో తక్కువ నిడివి ఉన్న గ్లామర్ రోల్ లో కనిపించింది. ఇవి కాకుండా మిగిలిన సినిమాలు అన్ని కూడా ఆమె ఖాతాలో డిజాస్టర్స్ జాబితాలో ఉన్నవే. ఏవీ కూడా కమర్షియల్ గా ఆమె కెరియర్ కి ఉపయోగపడలేదు. అందుకే గ్లామర్ షో విషయంలో ఎలాంటి హద్దులు పెట్టుకోకపోయిన ఆశించిన స్థాయిలో సక్సెస్ ని మాత్రం టాలీవుడ్ లో ప్రగ్యా జైశ్వాల్ అందుకోలేదు. ఇదిలా ఉంటే ప్రతి ఏటా బాలీవుడ్ చిత్రాలకి ఇచ్చే ఐఫా అవార్డుల వేడుకలో సెలబ్రిటీలు అందరూ పార్టిసిపేట్ చేస్తారు. ముఖ్యంగా బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ఉన్న అందాల భామలు అందరూ కూడా ఐఫా ఉత్సవంలో గ్రీన్ మ్యాట్ పై అదిరిపోయే కాస్ట్యూమ్స్ తో తళుకులీనుతూ ఉంటారు. అందాల భామల హాట్ షోలకి ఈ వేడుక బెస్ట్ ప్లేస్ అని చెప్పొచ్చు. ఐఫా వేడుకలకి వెళ్తే అందరి హీరోయిన్స్ గ్లామర్ షోకి ఒకే సారి చూసేయొచ్చు. అంతగా హాట్ బ్యూటీస్ అలరిస్తూ ఉంటారు. ఇక ఐఫా వేడుకలలో పాల్గొనే ఫోటోలని కూడా అందాల భామలు వారి ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి కలర్ ఫుల్ విందు అందిస్తారు. ఈ వేడుకలో ఈ సారి ప్రగ్యా జైశ్వాల్ కూడా పార్టిసిపేట్ చేసింది.
ఈ అమ్మడు రెడ్ కలర్ అవుట్ ఫిట్ తో ఐఫా సంబరాలలో హాట్ హాట్ నడుము అందాలతో కనువిందు చేసింది. అయితే హెూటల్ కి వెళ్లి మార్చుకునేంత టైమ్ లేకపోవడం కారులోనే కాస్ట్యూమ్స్ మార్చేసి మ్యాకప్ వేసుకొని బోల్డ్ గా రెడీ అయిపొయింది.



Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com